Regd: No. H 634 Andhra Janatha Hyderabad 6 పేజీలు 7 నయా పైసలు

24 సంవత్సరాల అనుభవం గల కొలంటి సంస్థలు బాగుచేసి యున్నాము
వరిబీజము (బుడ్డ)
ఆపరేషన్ లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును
వివరములకు;
రే అండ్ కో., (రిజిష్టర్డు) దవాఖాన
సికింద్రాబాద్ బస్ డిపో ఎదుట
గౌలిగూడ. హైదరాబాద్.
(Khan & Sons)

ఆంధ్రజనత

ఆరోగ్యమే మహాభాగ్యము
తాము ఇంత బలహీనతతో బాధపడనేలా? సౌఖ్యముగా, ఆనందముగా, ఉత్సాహముగా, కాంతివంతముగా నుండి, ఆనందమయ జీవితమును, పొంద దలచినచో, ఫల, పుష్ప, రసములతోను, మూలికాసారముల తోను, తయారైన "సెర్వితాల్" ఒకసీసాను వాడండి సీసా ఖరీదు రు 5-75 మాత్రమే. నూటికి నూరు పాళ్ళు గ్యారంటీ అని ప్రపంచ ఖ్యాతి కొంద వున్నది.
ఇండియన్ మెడిసిన్ హౌస్,
ఫోన్: 818 విజయవాడ-2

200013

సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం
సంపుటి 4 హైదరాబాద్, బుధవారం 14-1-1959 సంచిక 192

అహమ్మదాబాద్ సమీపంలో విద్యార్థులపై లాఠీ ప్రయోగం

స్నాతకోత్సవంలో ప్రసంగించటానికి వచ్చిన ఛాన్సెలర్‌పై రాళ్లు రువ్వి, హింసా దౌర్జన్యాలు

10 మంది అరెస్టు, 50 మంది పోలీసు అధికారులకు గాయాలు

—:(o):—

వల్లభ భాయి యూనివర్శిటీ వద్ద జరిగిన సంఘటన

—:(o):—

వైస్ ఛాన్సెలర్ నియామకం విషయంపై పేచీ

అహమ్మదాబాద్, జనవరి 13

సర్దార్ వల్లభభాయి యూనివర్శిటీ స్నాతకోత్సవంలో ప్రసంగించటానికిగాను బొంబాయి గవర్నర్ (యూనివర్శిటీ ఛాన్సెలర్ కూడా ఆయన) శ్రీ శ్రీప్రకాశ్ నేటి మధ్యాహ్నం అక్కడికి వెళ్లినప్పుడు ఆయనపట్ల అసభ్యంగా ప్రవర్తించి అల్లరి చర్యలకు పూనుకొన్న విద్యార్థులను చెదరగొట్టటానికిగాను పోలీసులు నేడు యూనివర్శిటీ ప్రాంతం ఆనంద్‌వద్ద వరుసగా అనేకసార్లు లాఠీలు, బాష్పవాయు ప్రయోగం జరిపారు.

"గౌరవవందనం"స్వీకరించినవెంటనే విద్యార్థులు చాలామంది పెద్దగుంపుగా వచ్చి ఆయనను చుట్టుముట్టి అల్లరి చేసినట్టు అధికార వార్తలు తెలుపుతున్నవి.

జాతీయ గీతం ఆలపించ బడుతుండగా విద్యార్థులలో ఒక వర్గం హఠాత్తుగా పెద్ద పెద్ద అరుపులు, నినాదాలు ప్రారంభించి,గవర్నర్ వారిని వారించటానికి ప్రయత్నించగా ఆయనపై దుమ్ము చల్లి, రాళ్లు విసిరారట. కొద్ది రోజులుగా ఆనంద్ నుంచి వినవస్తున్న వార్తల ప్రకారం యూనివర్శిటీ వ్యవస్థాపకుడైన భాయిలాల్ భాయి పటేల్ జన్మస్థలమైన బొంబాయి మాజీ మంత్రులలో ఒకరైన శ్రీ భావూభాయి పటేల్‌ను యూనివర్శిటీ వైస్-ఛాన్సెలర్‌గా నియమించరంకు విరసనగా స్నాతకోత్సవ సమయంలో ఛాన్సెలర్ వచ్చినప్పుడు ప్రదర్శనలు జరపటానికి యూనివర్శిటీ విద్యార్థుల కార్యాచరణ సంఘం నిశ్చయించుకొన్నట్టు తెలుస్తున్నది. ప్రదర్శకులకు పూనుకొన్న విద్యార్థులు చిన్న చిన్న గుంపులుగా స్నాతకోత్సవంకోసం ఏర్పాటు చేయబడిన పెండాల్ చుట్టూ చేరి, రాళ్ళు విసరటం ప్రారంభించారట. గవర్నర్ విడిది చేసిన యూనివర్శిటీ అతిథి భవనం దగ్గిరికి వెళ్ళి అక్కడ కూడా రాళ్లు విసిరినట్టు అధికార వార్తలు తెలుపుతున్నవి.

రాళ్ళు తెప్పలు తగిలి పోలీస్ డిప్యూటీ జనరల్ శ్రీ పి. ఎమ్. పంత్, మరి నలుగురు పోలీసు అధికారులకు, పదిమంది కానిస్టేబుల్స్‌కు గాయాలు తగిలాయట.

విద్యార్థులను వారించటానికి పోలీసులు మొదట ఎంతో ఓపికతో ప్రయత్నించారు. అయినప్పటికి వారు దారికి రాకపోవటంవల్ల మొదట వరుసగా అనేకసార్లు బాష్పవాయువును ప్రయోగించారు. పోలీసు రక్షణక్రింద స్నాతకోత్సవం జరుగుకొన్న ప్రకారం జరిగిపోయినది కాని చెల్లాచెదరై

(మిగతా 6వ పేజీలో)

ఘనా ప్రధానిపై రిట్ దరఖాస్తు

ప్రతిపక్ష నాయకులను నిర్బంధంలో ఉంచినందుకు

అక్రా, జనవరి 12

ప్రతిపక్షనాయకులిద్దరిని నిర్బంధంలో ఉంచిన సందర్భంగా ఘనా ప్రధాని క్వామే ఎన్ క్రూమా పైన, మరిద్దరు ప్రభుత్వాధికారులపైన హెబియస్ కార్పస్ దరఖాస్తుకు సంబంధించిన రిట్ నోటీసులు అమలు జరపాలని అక్రా న్యాయాధిపతి ఈరోజున ఆదేశించారు.

పై ప్రతిపక్ష నాయకులిద్దరూ డాక్టర్ ఎన్ క్రూమాను బందీగా పట్టుకోవటానికి లేదా హత్యచేయటానికి కుట్రపన్నారని, ప్రభుత్వాన్ని దౌర్జన్య పూర్వకంగా పడగొట్టడానికి పూనుకొన్నారని నేరాలు మోపబడినాయి. వారు డిసెంబర్ 19వ తేదీన నిర్బంధంలోకి తీసుకోబడినారు. ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద వారు, విచారణ జరుపబడకుండా 5 ఏళ్ళపాటు నిర్బంధంలో ఉంచబడవచ్చు.

రిట్ దరఖాస్తుపైన వాదోపవాదాలు జరుపటానికి న్యాయాధిపతి జనవరి 22వ తేదీని నిర్ణయించారు.

సంక్రాంతి సందర్భంగా
మా శుభాకాంక్షలు

మాపోషకులకు, మిత్రులకు, అభిమానులకు సంక్రాంతి సందర్భంగా శుభాకాంక్షలు సమర్పిస్తున్నాము

త్వరలోనే ప్రారంభం కానున్నది
సుఖనివాస్
(ఏ. సి. సెంట్రల్ హీటింగ్ & లాండ్రీ)
రాష్ట్రపతిలోకి పిందరాబాద్
నిర్వాహకులు, తమ అసంఖ్యాకమైన పోషకులకు వీలుగా ఉండడానికి గాను ఒక రెస్టారెంట్ విభాగము అతి త్వరలోనే ప్రారంభించ మన్నారని సంతోషపూర్వకంగా తెలియజేస్తున్నారు.
తేదీకై నిరీక్షించండి
తంతి: Sukhanivas ఫోన్ : 74047

తెలంగాణా సహకార సంఘాలపట్ల ఆడిట్ అధికారుల వైఖరి

అచ్యుతరెడ్డి, అన్వారీగారల విమర్శ

హైదరాబాద్, జనవరి 13

ఆంధ్ర-తెలంగాణాలలోని సహకార చట్టాలను ఏకీకరించే విషయంలో సహకార శాఖ బుద్ధిపూర్వకంగా ఆలస్యం చేస్తున్నదని హైదరాబాద్ రాష్ట్ర సహకార సంఘం అధ్యక్షులు శ్రీ మాధవరావ్ అన్వారీ, తెలంగాణా ప్రాంతీయ సంఘాధ్యక్షులు శ్రీ కె. అచ్యుతరెడ్డిగార్లు నేడొక ఆరోపణ చేశారు.

తెలంగాణా సహకార మహాసభ ఆమోదించిన తీర్మానాన్ని పత్రికా విలేఖరులకు వివరిస్తూ శ్రీయుతులు అన్వారీ, రెడ్డిగారలు సంయుక్తంగా అన్నారు.

సహకార సంఘాలపట్ల, సహకార సేవకులపట్ల సహకార శాఖోద్యోగులు ప్రదర్శిస్తున్న విరోధ భావాన్ని మహాసభ తీవ్రంగా విమర్శించింది. సహకారోద్యమానికి సంబంధించిన సమస్యలను ప్రభుత్వం సకాలంలో క్రమంగా పరిష్కరించనిపక్షంలో నిర్దిష్ట పెట్టున నిర్వహింపబడే ఒక కార్యక్రమాన్ని తయారు చేయటానికి కూడా మహాసభ స్థాయీ సంఘానికి అధికారాలను ప్రసాదించింది.

సహకార సంఘాల నిర్వహణ విషయంలో ప్రభుత్వ శాఖోద్యోగుల జోక్యం అమితంగా ఉంటున్నదని, లెక్కలు ఆడిట్ చేసే పద్ధతి సరిగా లేదని కూడా సహకార సేవకులు అంటున్నారు.

ప్రముఖ సహకార సేవకులు ఏదో ఒక కారణం వల్ల తిరిగి ఎన్నుకోబడకుండా చేయబడుతున్నారని, రిజిస్ట్రారు వారి ఆదేశానికి వ్యతిరేకంగా చర్యలు సంఘాన్ని నష్టపరచటం కష్టంలేక సభ్యులు దూరదూరంగా ఉండటం జరుగుతున్నదని కూడా పై సమావేశం అభిప్రాయ పడుతున్నది.

సంఘాలకు ప్రభుత్వ శాఖాధికారులే కార్యదర్శులుగా ఉండాలని సహకార శాఖ ఆదేశిస్తున్నది. లేవిపోనిభయాందోళనలో సంఘాలు అలాగే చేస్తున్నాయి. కాని, కేంద్ర జ్యాంతులలో అలా నియమించబడిన అధికారులకు సరియైన అనుభవం లేకుండా ఉన్నది. అందులో చాలా మంది ఆంధ్రలోని సహకార సంఘాల సంగతి గాని, తెలంగాణా

(మిగతా 6వ పేజీలో)

ఆంగ్లో, ఈజిప్షియన్ ఆర్థిక ఒడంబడిక

తుదిరూపాన్ని ధరించినట్టు ప్రపంచబ్యాంక్ గవర్నర్ వెల్లడి

కైరో, జనవరి 12

రేపు జరిగే ఆంగ్లో-ఈజిప్షియన్ ఆర్థిక సంప్రదింపుల అనంతరం దానికి సంబంధించిన ఒడంబడికపై సంతకాలు చేసుకునే తేదీ నిర్ణయింపబడవచ్చునని నేషనల్ బ్యాంక్ గవర్నర్ డాక్టర్ అర్థెర్ లాల్ ఎల్ ఎమరీ నేడిక్కడ వెల్లడి చేశారు.

సూయజ్ వివాదానంతరం బ్రిటన్-ఈజిప్టులమధ్యసంభవించినఆర్థిక విషయక విభేదాలను తొలగించటానికి ఆ రెండు దేశాల మధ్య రాయబారాలు నడపటానికి వచ్చిన ప్రపంచ బ్యాంక్ గవర్నర్ ఈజీన్ బ్లాక్‌తో ప్రెసిడెంట్ నాసర్ రెండు గంటలసేపు చర్చలు జరిపిన తరువాత పై ప్రకటన చేయబడినది.

మద్రాసులో మార్షల్ టిటోకు ఘన స్వాగతం

యుగోస్లావియా అధ్యక్షుని భారత పర్యటన ప్రారంభం

మద్రాసు, జనవరి 13

యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో, ఆయన సతీమణి శ్రీమతి జోవెంకా బ్రోజ్‌కు మద్రాసులో ఈ రోజు ఉదయం సకల రాజ మర్యాదలతో ఘన స్వాగతం ఇవ్వబడింది.

మార్షల్ టిటో తమ స్వంత నౌక "గాలెబ్"లో రంగూన్ నుంచి ఈరోజు ఉదయంఇక్కడికి చేరుకున్నారు. భారత నౌకాదళానికి చెందినవిధ్వంసక నౌకలు ఐ.ఎన్.ఎస్. గోదావరి, గోమతి, గంగా సముద్రంలో 15 మైళ్ళ దూరం వరకు ఎదురువెళ్లి మార్షల్ టిటోను ఆహ్వానించాయి. అతిథిగౌరవార్థం 21 ఫిరంగులు ప్రేల్చబడినవి. "గాలెబ్" కూడా అలాగే ఫిరంగులు ప్రేల్చి ఈ దేశం పట్ల తమకున్న గౌరవాన్ని ప్రదర్శించినది.

ఉదయం సరిగా 8-45 నిమిషాలకు శ్రీ టిటో నౌక మద్రాసు హార్బరులో లంగరు వేసినది. అప్పుడు మరో 21 ఫిరంగులు ప్రేల్చ బడినవి.

అందరికంటే ముందు భారత దేశంలోని యుగోస్లావియా రాయబారి దూనన్ శ్వేడర్, సతీ సమేతంగా నౌకలోకి వెళ్ళారు. ఆయన వెనక రాష్ట్రపతి సైనిక కార్యదర్శి, హోర్సిటోనోల్ ప్రధానాధికారి శ్రీ ఆర్. కె. టాండన్, విదేశ వ్యవహారాల ఉపమంత్రిణి శ్రీమతి లక్ష్మీమేనన్ వెళ్ళి అతిథికి స్వాగతం చెప్పారు. ఆ తర్వాత మద్రాసు గవర్నర్ శ్రీ భక్తవత్సలం, ముఖ్య మంత్రి శ్రీ కామరాజ్ నాడార్ వెళ్ళారు.

63 సంవత్సరాల వయస్కుడైన యుగోస్లావియా నాయకుడు భారత దేశానికి రావటం ఇది రెండవ పర్యాయము. ఉదయం సరిగా 9-40 నిమిషాలకు ఆయన భారత భూభాగంపై కాలుపెట్టారు.

గవర్నర్, ముఖ్య మంత్రి టిటోకు పూలమాలలు వేశారు

తర్వాత శ్రీ టిటో ప్రత్యేకంగా నిర్మింపబడిన వేదికపైకి ఎక్కి భారత, యుగోస్లావియా పతాకాల వందనాలను సైనిక బ్యాండు భారత, యుగోస్లావియా జాతీయ గీతాలను వ్రాయిస్తుండగా వందనాన్ని స్వీకరించారు

ఆ తర్వాత మార్షల్ టిటో భారత వైమానిక దళం ప్రదర్శించిన సైనిక విన్యాసాన్ని తనిఖీ చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్ తన మంత్రి వర్గ సభ్యులను, నగర మేయర్, పెరిఫ్‌లను, సైనిక దళాధిపతులను టిటోకు పరిచయం చేశారు.

హార్బర్ నుంచి రాజభవన్ వరకు ఉదయం నుంచి రోడ్డుకిరుప్రక్కలా నిండుగా ఉన్న వేలాది జనం టిటో దంపతులకు ఘన స్వాగతమిచ్చారు.

హైదరాబాద్‌లో విస్తృత స్వాగత సన్నాహాలు

హైదరాబాద్, జనవరి 13

జనవరి 16 వ తేదీన ఇక్కడికి వస్తున్న యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటోకు ఘన స్వాగతం ఇవ్వటానికి గాను రాష్ట్ర ప్రభుత్వం విస్తృతమైన ఏర్పాట్లు గావిస్తున్నది. ఆయన రాక సందర్భంగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ముఖ్య కార్యక్రమాలలో 16వ తేదీ సాయంత్రం 6 గంటలకు నిజాం కళాశాల స్పోర్ట్సు పెవిలియన్‌లో పౌర సన్మానం ఒకటి.

నెహ్రూ, గ్రోమీకో సంభాషణలు

న్యూఢిల్లీ, జనవరి 13

ప్రధాని నెహ్రూతో, తూర్పు జర్మనీ ప్రధాని శ్రీ గ్రోమీకో నేడు తిరిగి తొలిసారి (సాయంత్రం) దాదాపు రెండు గంటలపాటు చర్చలు జరిపారు. శ్రీ గ్రోమీకో రేపు ఉదయం ఆగ్రా వెళుతున్నారు.

ఎకాడమీ పక్షాన అంధ కవికి అర్ధనూట పదార్లు

అధ్యక్షులు శ్రీ బి. గోపాల రెడ్డిగారిచే బహూకరణ

హైదరాబాద్, జనవరి 13

శ్రీ బాల బ్రహ్మచారి అనే ఒక పుట్టు గ్రుడ్డికవికి, ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య ఎకాడమీ పక్షాన అధ్యక్షులు శ్రీ బి. గోపాలరెడ్డిగారు నేడు అర్ధనూట పదార్లు బహూకరించారు.

ఎకాడమీ ప్రథమ వార్షికోత్సవ సందర్భంలో ఏర్పాటు చేయబడిన కవి సమ్మేళనంలో పై బహుమతి ప్రదానం జరిగింది.

మంత్రులు మారు వేషంలో వెళితే...?

కోయంబత్తూర్, జనవరి 13

మామూలు మనిషికైతే పోనీ మామూలే అనుకోవచ్చు కాని, కేంద్ర ప్రభుత్వంలో సభ్యుడుగా ఉంటున్న ఒక ఉపమంత్రికే ప్రభుత్వం నిర్ణయించిన ధరకు బస్తా బియ్యం డిండి దొరకటం తుర్పుటమై పోయినది. దీనికి కారణం ఉపమంత్రి, ఉపమంత్రిలా గాక తనెవరో తెలియనివ్వకుండా కేవలం మామూలు మనిషిలా వెళ్ళటమే. కోరిన ధర చెల్లించటానికి అంగీకరించినప్పటికీ వర్తకులు అదే ధరకు రసీదు ఇవ్వటానికి నిరాకరించారట. కావలిస్తే ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం (కొన్న ధర దానికంటె ఎక్కువ ఉన్నప్పటికీ) రసీదు ఇస్తామని వారు అన్నారట.

ఈ సంఘటన జరిగినది కోయంబత్తూరులో. దీనికి గురియైన ఉపమంత్రి పేరు శ్రీ ఎమ్. థామస్. కేంద్ర ఆహార శాఖలో ఉపమంత్రి ఆయన.

గ్రామాలు స్వయం సమృద్ధం కావాలి

రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ఉద్బోధ

సూరత్, జనవరి 13

గ్రామాలు శుభప్రదమైన సంతుష్ట జీవనం జరపాలంటే ఏ గ్రామానికి ఆ గ్రామం స్వయం సమృద్ధం కావాలని, అలా కావటానికి ఆ గ్రామాలు ఎక్కడ అత్యవసరమైన వస్తువులను అక్కడే ఉత్పత్తి చేసుకోవాలని, బయటి ప్రాంతాలపైన పూర్తిగా కాకపోయినా కొంత వరకైనా ఆధారపడటాన్ని తద్వారా తగ్గించు కోవాలని రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ నేడిక్కడ ఉద్ఘాటించారు.

పై విధమైన గ్రామ స్వరాజ్యాన్ని మహాత్మాగాంధీ ఆశించారని, ఆ లక్ష్యాన్ని సఫలం చేయటం గ్రామస్థులలోనే ఉన్నదని కూడా రాష్ట్రపతి అన్నారు.

బర్మాధిపతిని అఖిలభారత సహకార పత్ర ప్రణాళికను ప్రారంభిస్తూ రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ పై విధంగా ఉద్ఘాటించారు.

ఆ సందర్భంలో ఆయన ఇంకా ఇలా అన్నారు:

"గ్రామాల అభివృద్ధి అనేది ఢిల్లీ, కలకత్తా, బొంబాయిలలో ఉండి చేసే పని కాదు. గ్రామస్థులే దాన్ని సాధించాలి, వివిధ రంగాలలోను కృషిచేయటానికి, బాధ్యతలను నిర్వహించటానికి ప్రజలు ముందుకు వచ్చే వాతావరణం అక్కడ కల్పింపబడాలి. ప్రస్తుతం పట్టణాలకు పరిగెత్తుతున్న యువకుల దృష్టిని గ్రామాలవైపుకు మరలించటం జరగాలి.

"గ్రామాలలో అనుభవంగల వాళ్ళు, విద్యాధికులైన వాళ్ళు, బ్రతుకు తెరువు కోసం పట్టణాలకు వెళ్ళటం శోచనీయమైన విషయం. అలా వెళ్లినవారు అవకాశాలు లభించకపోవటంవల్ల నిరాశపడుతున్నారు.

"గ్రామాలను ప్రయోజనకరంగా తయారు చేయటం, గ్రామస్థులకు సుఖజీవనాన్ని కలిగించటం అన్నవి ప్రస్తుతం మనం ఎదుర్కొనవలసిన సమస్యలుగా ఉన్నాయి. గ్రామాలు ముడి పదార్థాలను ఉత్పత్తి చేస్తున్నాయి. ఇకపోతే అమితంగా లాభదాయకమైన ఒక కార్యవిధానాన్ని ఏర్పాటు చేయవలసి ఉన్నది. అవసరమైతే గ్రామాల స్వరూపాలను మార్చి అయినా సరే గ్రామాలు స్వయం సమృద్ధంగా ఉండేటట్టు మనం ప్రయత్నించాలి.

"నగరప్రాంతాలపరంపై అధ్యయనకారులు అంగంగా ఉపకరిస్తుంది. దేశంలో అమలుజరుపబడుతున్న పెద్ద పెద్ద అభి

(మిగతా 6వ పేజీలో)

సంక్రాంతి గీతం

"పిలుపు"

సంక్రాంతి రమణీయల
సంసిక్త నిశాపేళ
సుఖ స్వప్న మధురడోల
సుస్నిగ్ధపు రాగమాల.
నింగి నతి నవ్వు నురుగులు
నేలరాలి నంతలోనే
మచ్చికతో జగమంతయు
వెచ్చని కౌగిలి జేరెను.
ఎండవేడిమికి ధారుణి
గుండెపగిలి ఘోషించును
వాన జల్లులకు బీటలు
మానిపోయి హర్షించును.
ఎరుటి మనిషిలోన నెంత
పవగింపు ఉన్న నేమి?
చల్లనైన వాక్కు ఒకటి
చాలు మనసు కరిగించగ.
మనసుల మనసులు కలిపే
మందు మనిషికడ ఉందా?
ఉంటే అది ఒక్కటియే
ఉండుగాక "కారుణ్యము"
మనిషిలోని కారుణ్యము
మంచు తెఱల వోలె గురిసి
పొంగిపొరలి ప్రవహించిన
భువియే స్వర్గము కాదా?
మ్రోడులైన బ్రతుకులన్ని
వేడుకలై చిగురింపగ
కరుణా రసమును చిలికే
నరుడే దేవుడు కాడా?

జనవరి 15 వ తేదీన సెలవు

హైదరాబాద్, జనవరి 13

సైనిక దినోత్సవ సందర్భంగా జనవరి 15వ తేదీన రాష్ట్రంలోని పాఠశాలలు, కళాశాలలకు సెలవు రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయాన్ని ఒక ప్రకటనలో వెల్లడించినది.

ఇందిరాగాంధీ అభ్యర్థిత్వాన్ని బలపర్చటానికి అధిష్ఠానవర్గం నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 13

కాంగ్రెస్ అధ్యక్ష స్థానానికి శ్రీమతి ఇందిరాగాంధీ అభ్యర్థిత్వాన్ని బలపర్చటానికి నాగపూర్ కాంగ్రెస్ సభ సమయంలో అధిష్ఠాన వర్గం లాంఛనంగా ఒక నిర్ణయం తీసుకొన్నదని ఎ.ఐ.సి.సి. కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారు నేడు ఇక్కడ విలేఖరులతో అన్నారు. [illegible] ఆంధ్ర నుంచి ఒకటి రెండు ఇందిరా గాంధీ పేరును ప్రతిపా

(మిగతా 6వ పేజీలో)

సంక్రాంతి శుభ సమయమున మా హృదయ పూర్వక అభినందనలు!
మూపద్ద ధర్మవరం, బెంగుళూరు, కంచి, బెనారెస్ సిల్కు చీరలు; గద్వాల్, కోయంబత్తూర్, వరియూర్, కోడంబాకం, వెంకటగిరి, ఉప్పాడ నూలు చీరెలు, బ్లవుజ్ పీసులు, చోళీ కనుములు అనేక సమానాలలో వివిధ రంగులలో గలవు
ధరలు సరసము!!
నాణ్యత ఆశించువారికి నమ్మకమైన సంస్థ!!!
ధర్మవరం సిల్క్ హౌస్
జనరల్ బజార్ (ఫోన్: 74085) సికింద్రాబాద్

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనం
హైదరాబాద్
శునకప్రదర్శనం: 1959 జనవరి 17, 18 తేదీలు.

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనం
హైదరాబాద్
ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘం సమర్పించు కార్యక్రమం
నేడు [14-1-59] సాయంత్రం 6-30 గంటలకు
అల్లాతూర్ బ్రదర్స్ (మద్రాసు)చే కర్ణాటక సంగీతం
ప్రవేశ రుసుములు: రు. 3, 2, 1.
రేపు (15-1-59) సాయంత్రం 6-30 గంటలకు
'పామర శివరాత్రి'
నల్లరామమూర్తి, వారి బృందంచే (మద్రాసు సినీనటులు)
తెలుగు నాటకం
ప్రవేశ రుసుములు: రు. 3, 2, 1.
ఎగ్జిబిషన్ థియేటర్‌లో
హైదరాబాద్ (ఫోన్: 5625)

విళంబినామ సంవత్సరం

బుధవారము, జనవరి 14, 1959
పుష్యశుద్ధ పంచమి
పంచమి ఉ॥ 10–42
పూ॥భా॥సా॥ 5–18
వర్జ్యం రా॥ 8–41 మొ॥52–24కు

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబర్లు
సంపాదక వర్గం: 4303
మేనేజ్ మెంట్: 4950

బుధవారం, జనవరి 14, 1959

నాగపూర్ కాంగ్రెస్-2

నాగపూర్ సమావేశంలో కాంగ్రెస్ ఆమోదించిన తీర్మానాలలో కెల్ల ప్లానింగ్, ఘనసంస్కరణలకు సంబంధించినవి అతి ముఖ్యమైన వనటంలో సందేహం లేదు. ఈ రెండు తీర్మానాల వల్ల ఆర్థిక విప్లవోద్యమంలో ఒక నూత్న అధ్యాయం ప్రారంభం కాగలదని ప్రధాని నెహ్రూ ప్రకటించటంలో అతిశయోక్తి లేదు.

ప్లానింగ్‌కు సంబంధించిన తీర్మానంలో ద్వితీయ పంచవర్ష ప్రణాళికను విజయవంతం చేయటానికి గైకొనవలసిన చర్యలను వివరించి, తృతీయ ప్రణాళిక రచన ఏ సూత్రాల ప్రకారం జరగవలెనో స్పష్టం చేసారు. ఈ తీర్మానంలో ప్లానింగ్ ప్రధాన లక్ష్యం ప్రజాస్వామిక సోషలిస్టు సమాజ స్థాపనేనని ప్రజలకు స్పష్టంగా, కచ్చితంగా చెప్పివేయాలని పేర్కొన్నారు. సోషలిస్టు సమాజ లక్ష్య సిద్ధికి ప్లానింగ్‌ను సాధనంగా చేసుకొనటం ఎంత అవసరమో ప్లానింగ్ ద్వారా త్వరిత గతిని దేశాభివృద్ధిని సాధించటానికి సోషలిస్టు సూత్రాల కనుగుణ్యంగా ప్రణాళికలను రచించటం కూడా అంత ముఖ్యం. దేశాన్ని అతి శీఘ్ర కాలంలో ఉచ్చస్థితికి తీసుకురావాలంటే సోషలిస్టు ప్లానింగ్ వినా వేరొక మార్గం లేదని ప్రధాని నెహ్రూ ప్రకటించటానికి కారణం ఇదే.

ప్లానింగ్ ద్వారా అభివృద్ధిని సాధించాలన్న విధానాన్ని అమలు పరచటం అన్నది ఎనిమిది సంవత్సరాల క్రితమే ప్రారంభమైనప్పటికీ, అన్ని విషయాలను సమగ్రంగా, కూలంకషంగా పరిశీలించి రూపొందించిన ప్రణాళిక ద్వితీయ పంచవర్ష ప్రణాళిక మాత్రమే. ప్రథమ పంచవర్ష ప్రణాళిక కేవలం అంతకు ముందు తలపెట్టిన బృహత్తర నదీ లోయ ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తిచేసాగించటానికి, వ్యవసాయాభివృద్ధి, రవాణా సౌకర్యాల పునరుద్ధరణ మున్నగు పరిమిత లక్ష్యాలతో ప్రారంభించబడినది. అది విజయవంతంగా అమలు పరచబడినప్పటికీ, తద్వారా దేశావసరాల దృష్ట్యా సాధించబడవలసినంత అభివృద్ధి సాధించబడలేదు.

పెట్టుబడి వ్యయం దృష్ట్యానే గాక, నిర్దేశించబడిన లక్ష్యాల దృష్ట్యా కూడా ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ప్రథమ ప్రణాళికకంటే చాలా బ్రహ్మాండంగా ఉన్నదనటం వాస్తవమే. కాని ద్వితీయ పంచవర్ష ప్రణాళికను అమలుపరచటంలో అనేక గడ్డు సమస్యలు ఎదురైనవి. వీటిలో కొన్ని విధిపరాత్తు లేర్పరచిన అవాంతరాల వల్ల ఉత్పన్నం కాగా, మరికొన్ని ప్రణాళికా రచనలో జరిగిన లోపాల ఫలితంగా ఉత్పన్నమైనవి. ద్వితీయ ప్రణాళిక ఒడుదుడుకులకు లోను కావటానికి ముఖ్య కారణం ప్రణాళిక పథకాలకు కావలసిన విదేశ మారకద్రవ్యం, దేశంలో సేకరించవలసిన పెట్టుబడి ధనం తగినంతగా లభించకపోవటమే నని తీర్మానంలో స్పష్టంగా పేర్కొన్నారు. అదృష్ట వశాత్తు ఇండియా పట్ల స్నేహ భావం కల విదేశాలు చేతనైనంత ద్రవ్య సహాయం అందజేయటానికి అంగీకరించటం వల్ల ద్వితీయ ప్రణాళిక చాలా వరకు కష్టాల నుంచి గట్టెక్కినది. కాని, దేశంలో పెట్టుబడి ద్రవ్యాన్ని సేకరించటం అన్నది ఇంకా సమస్యగానే ఉన్నది. ఇక ముందు దేశాభివృద్ధి కోసం దేశంలో లభ్యమయ్యే సాధనసంపత్తిని సమకూర్చుకొనటం విషయంలో ప్రతిబంధకాలు ఏర్పడకుండా చూసుకోవాలంటే పెట్టుబడి ద్రవ్య సేకరణకు మరింత కట్టుదిట్టమైన కొత్త మార్గాలను అనుసరించక తప్పదు. పెట్టుబడి ద్రవ్య సేకరణ మార్గాలు సోషలిస్టు సూత్రబద్ధమైనప్పుడే ప్రణాళిక నిర్వహణ సక్రమంగా సాగుతుంది.

గాలి పటములు ఎగురవేయుటపై నిషేధం

హైదరాబాద్, జనవరి 12

ఇందుమూలముగా ఎల్లజనులకు తెలియచేయడమేమనగా ప్రజలు తిరుగు స్థలములలో, వీధులలో గాలిపటము–పతంగులు–ఎగురవేయుట, హైదరాబాదు సిటీపోలీసు సెక్షన్ 63/9 చట్టం ప్రకారం నిషేధింపబడినది. ఇందుకు వ్యతిరేకమైనచో శిక్షాస్పదులగుదురు.

కాబట్టి జనులెల్లరు తమతమ బాలురను గాలి పటముల కొరకు వీధులందు పరుగిడనీయకుండుటకై కోరుచున్నాం. మరియు ఇట్టి ప్రమాదాస్పదమం దెల్లరు పోలీసులకు తోడ్పడినచో ప్రమాదాలు వాటిల్లవు.

నగరంలో టిటో కార్యక్రమాలు

హైదరాబాద్, జనవరి 12

యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో జనవరి 17వ తేదీ ఉదయం 9–30 గంటలకు ఉస్మానియా యూనివర్శిటీలో ఆయన గౌరవార్థం ఏర్పాటు చేయబడిన ఒక సభలో ప్రసంగిస్తారు. యూనివర్శిటీలోని విద్యార్థులు, అధ్యాపకులతోపాటు అనుబంధ కళాశాలలు, పాఠశాలలకు చెందినవారు కూడా సభలో పాల్గొనవచ్చు.

ఈడ్పుగల్లు పంచాయతీ ఉపాధ్యాక్షుని తొలగింపు

హైదరాబాద్, జనవరి 12

విజయవాడ తాలూకాలోని ఈడ్పుగల్లు గ్రామ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ వి. నరసింహారావుగారిని జనవరి 16వ తేదీ నుంచి అధికారం నుంచి తొలగించాలని స్థానిక స్వపరిపాలన శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆదేశించారు.

అబ్రహాం లింకన్ అమర గాథ

అమెరికా 16వ ప్రెసిడెంట్ అబ్రహాం లింకన్‌లోని మానవత్వం, తాలిమి, సాధారణ మానవాళిపట్ల ఆయనకు గల ప్రేమానురాగాలు, ప్రజలకోసం ప్రజలచే పరిపాలింపబడే ప్రజా ప్రభుత్వం యెడల ఆయనకు గల శ్రద్ధాసక్తులు ఆయన జీవించి ఆసువులు బాసిన తీరు వీటి అన్నిటి మూలంగా ఆయన పవిత్ర నామం మానవ చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖింపబడింది.

1809లో అబ్రహాం లింకన్ జన్మించారు. ఆ సమయంలో అమెరికాలో బానిస వ్యాపారం ప్రబలంగా ఉన్నది. ఆయన అక్షర జ్ఞానం లేని ఒక పల్లెరైతుగా ఉంటాడనిపించింది. కాని స్వయం కృషితో వృద్ధి చెంది, బానిసత్వాన్ని నిర్మూలించి, అమెరికన్లు అందరూ సమానులే, అందరూ స్వేచ్ఛా జీవులే అనికనిరూపించిన మహా పురుషుడుగా పేరు ప్రతిష్ఠలు ఆర్జించి అమరజీవి అయినాడు. ప్రజాస్వామ్యం, మానవ హక్కులు, వ్యక్తిగత గౌరవం వీటి అన్నిటి నిఘంటువే ఆయన జీవితం.

అమెరికాకు స్వాతంత్ర్యం లభించి ఇంచుమించు పాతికేళ్లు అయింది. 1800ల ప్రాంతంలో అమెరికా అప్పుడప్పుడే అభ్యుదయ పథంలో ప్రగతి ప్రారంభించింది. క్రమక్రమంగా విస్తరిల్లుతున్నది. కలోనియల్ కాలం నాటి నుంచి బానిస వ్యాపారం వస్తూనే ఉన్నది. తూర్పు ప్రాంతంలో స్థిరనివాసం ఏర్పరచుకొన్నవారు, మరికొందరు కొత్తకొత్త ప్రదేశాలు అన్వేషిస్తూ దాటి తెన్నూ లేని పశ్చిమ ప్రాంతానికి బయలుదేరారు. అలాంటి కొత్తకొత్త ప్రదేశాలలో పొట్టపోసుకొనే ఉద్దేశంతో అబ్రహాం లింకన్ తండ్రి కూడా తన కుటుంబంతో సహా ప్రయాణం కట్టారు.

లింకన్ తండ్రి వడ్రంగం చేసేవారు. కాని తన కుటుంబ పోషణార్థం పేట తొమ్మిదేళ్ళ అబ్రహాం తన చెల్లెలు కొరకై తరచు అడవుల్లోనే కాలం రాత్రిళ్ళు హడలిపోకుండా, ఏవో గడపవలసి వచ్చేది. లింకన్ తల్లి నాన్సీ కథలు అవీ చెప్పి, కంటికి రెప్పలా హాంక్స్ లింకన్ పైన, ఏబ్‌నూ, ఆయన కాపాడుతూ వచ్చేవాడు.

చిట్టి చెల్లెలినూ, వాళ్ళకున్న పొలాన్నీ కాపాడుకున్నాక తర్వాత, అబ్రహాం చూడవలసిన బాధ్యత పడేది. తన తండ్రి ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెం ఉత్తేజ పూరితం కావడానికి తన తెలుగల గీక వితంతువును మళ్ళీ పెళ్ళి మాతృదేవే కారణమనేవాడు ఏబ్ చేసుకొని తీసుకొచ్చాడు. అబ్రహాం (అబ్రహాం లింకన్). "పరమేశ్వరుడు సవతి తల్లి శారీరకంగానూ, మానసికంగానూ ఆశీర్వదించుగాక, నేను పైకి కనుగానూ బలవంతులం. తన తెలివి రావడానికీ, పైకి రావాలనే ఆత్మ తేటలతో ఆ ఇంటిలో ఒక నూతన జీవ్యం నాలో ప్రజ్వరిల్లటానికీ ఆమే తెలివి పెరిగించింది. మరిక ఆ ఇల్లు సంతోషకారణం. నేనామె యెడల ఎన్నటికీ పూర్తి కుటుంబంతో కలకాలం ఋణపడి ఉండేటట్లు" అని హృదయాంజలి ఘటించారు.

అబ్రహాం లింకన్‌కు 11వ వత్సరాలు నిండేసరికి ఆయన ఉండే ప్రాంతాలలో ఒక దారి వెళ్ళే వ్యక్తుల కు క్షేత్రానికి దగ్గరగా గృహంతో పాటుగా ఏర్పడిన తర్వాత ఒక పాఠశాల స్థాపించారు. లింకన్ ఏబ్‌నూ, చిట్టి చెల్లెలు అబ్రహాంకు చదివించాలని లేక పొలం పనులలోనే చేర్చారు. వారి దిద్దుబాటులో పని చేయించాలా అన్నది ఒక అడుగులు, వత్తిడి దుష్టంగా నేర్పుకుమన్న. వృద్ధ కాయుడైన తండ్రి అతని అభిలాష. "మీరు చదవ అబ్రహాంకు పొలం పనికి పంపితే తనకు పనుల, వ్రాయటం బాగా నేర్చుకోవడం మాదోడుగా ఉంటాడని వాళ్ళ కోవాలి. పెరిగి పెద్దవాళ్ళయినప్పుడు మేధావులుగానూ, మంచివారుగానూ ఉండేటందుకు విజ్ఞానం సంపాదించుకోవాలి" అని వారికి పదేపదే బోధిస్తుండేది. ఈ వాక్కులు ఏబ్ లేత హృదయంలో లోతుగా పాతుకొని పోయినవి.

అబ్రహాంకు ఏడేళ్ళ వయస్సప్పుడు, వారి కుటుంబం ఇండియానాలోని ఒక వ్యవసాయ క్షేత్రంలోనికి మారవలసి వచ్చింది. ఇదికూడా అరణ్య ప్రదేశమే. శరదృతువులో వారంతా అక్కడి అడవి నరికి తమ నూతన గృహ నిర్మాణం సాగించారు. శీతాకాలం పడ్డానికి ఇంకా ఆట్టే రోజులు లేవు కనుక, చకచక ఒక దారు గృహం నిర్మించుకొన్నారు. ఆ పరిసర ప్రాంతాలలో పాఠశాల లేకపోవటంచేత, వారి చదువుకు అంతరాయం కలిగింది. ఇక గత్యంతరం లేక ఏబ్ వ్యవసాయం మొదలు పెట్టాడు.

1818 శరత్కాలంలో, ఒక కొత్త వ్యాధి అక్కడ చెలరేగి చాలా మందిని పొట్టన పెట్టుకొన్నది. అబ్రహాం తల్లి కూడా ఆ మహామారికి ఆహుతి అయింది. ఒక వారం రోజులలోపునే ఆ మెకు వ్యాధి సోకటం, మృత్యువాత పడడం కూడా జరిగిపోయినవి. పైన్ కలపతో శవపేటికను తయారు చేయటంలో తండ్రికి, అబ్రహాం కూడా సాయపడ్డారు. వారిని ప్రేమానురాగాలతో పెంచి పోషించిన ఆ మాతృమూర్తికి అదే ఆయన చేసిన అంతిమ సేవ.

క్రుంగి కృశించి పోతున్న ఆ కుటుంబానికి విషమ పరీక్ష అన్నట్టు శీతాకాలం ఉధృతంగా వచ్చిపడింది. తల్లిగారు లేని పసిపాపల జాలిగాథ తలచుకుంటే మనసు తరుక్కుపోతుంది. ఆహారం కోసం వాళ్ళ తండ్రి అడవుల్లో ఆ ఎదుకలు కొరికే చలిలో ఎంతోకాలం ఉండిపోవలసి వచ్చేది. ఆ పసికందులకు ఆ ఏకాకి ఇంటిలో భగవంతుడే దిక్కు. తొమ్మిదేళ్ళ అబ్రహాం తన చెల్లెలు రాత్రిళ్ళు హడలిపోకుండా, ఏవో నాన్న వాదించారు. తెలివితేటలు గల ఆ కుర్రవాడిని బడికి పంపించడమే మంచిదని అన్నది వాళ్ళ ఘనుతల్లి.

ఏబ్ సవతి తల్లి పట్టిన పట్టుదల వదలలేదు. చివరకు ఆమె నెగ్గింది. అతను బడిలో చేరాడు. పుస్తకాలంటే అతనికి ప్రీతి ఎక్కువ సాగింది. కాని ఆయన తండ్రి కొడుకును పొలం పని కూడా చెయ్యమని బలవంతపెట్టేసాగాడు. అందుచేత ఆయన చదువు కుంటుపడింది. గట్టిగా ఒక ఏడాది పాటైనా పాఠశాలకు వెళ్ళలేకపోయారు. చేతికి దొరికిన ప్రతి పుస్తకాన్ని చదవటం ప్రారంభించారు. చదవడానికి ఒక ప్రత్యేక సమయం గాని, ఒక స్థలమని లేకుండా అదును దొరికినప్పుడల్లా పుస్తకాలతో కాలక్షేపం చేశారు. ఒక్కొక్కప్పుడు మైళ్ళ తరబడి నడిచి వెళ్ళి బారుగురి స్నేహితుల వద్ద పుస్తకాలు తెచ్చుకొని తిరిగి ఇచ్చివేస్తూండేవాడు. పగలంతా పొలంలో కష్టపడి వచ్చిన తర్వాత రాత్రి పూట తన ఇంటిలో నిప్పు సెగను కూర్చుని ఆ కుంపటి వెలుగులో కొయ్య పార మీద బొగ్గుతో వ్యాసాలు వగైరా వ్రాసుకొనేవారు పాలు నిండిపోయిన తర్వాత మొదటి పంక్తులు చెరిపివేసి, ఆ వ్యాసంకొనసాగించేవారు. ఇక పుస్తకాలు రాత్రిళ్ళు కూడా చదవడం గురించి వేరే చెప్పనవసరం లేదు.

అబ్రహాం లింకన్‌కు 19 సంవత్సరాలు నిండినవి. ఒక రోజున ఆయన ఒక పడవ మీద మిసిసిపీ నదిలో న్యూ ఆర్లియన్స్‌కు వెళ్ళారు. బానిసలు చేసే వారిని అక్కడ స్వయంగా తొలిసారిగా చూచారు. ఆయన జాలి గుండె కరిగిపోయింది. ఎంతో బాధపడ్డారు. అట్టి రోజులు సమీప పూర్వమే వాళ్ళ కుటుంబం కూడా పడుగురగా పనుగడ సాగించింది. ఇల్లినాయిలో మళ్ళీ కొత్తగా జీవనం సాగిస్తారు. అక్కడి నేల బాగుచేసుకొని సొంత ఇల్లు కట్టుకొన్నారు.

(మిగతా 5వ పేజీలో)

చైనీస్ జానపద కథ:

పిల్లి పేరు

మింగ్ రాజవంశీయుల కాలంలో (1368–1644) చైనా దేశంలో సాహిత్యం బాగా అభివృద్ధికి వచ్చింది. "పశ్చిమ దేశాలయాత్ర" (హ్సియుచి) అన్న మహాకావ్యం భారతీయ జానపద సాహిత్యానికి ఎంతో ఋణపడి ఉన్నది. ఇందులోని ప్రధాన పాత్ర అయిన సన్‌వు–కుంగ్ అనే వానరుడు చైనీస్ జానపద సాహిత్యానికి చెందిన వాడే ననడంలో సందేహం లేదు అయినప్పటికీ దీనిలో భారతీయ సాహిత్య ప్రభావాలు కొన్ని కనబడతాయి. రామాయణం లోని హనుమంతునికీ ఈ వానర పాత్రకూ మధ్య అనేక సామ్యాలు కనబడతాయి. చైనీస్ మహాకావ్యంలోని ఆ వానరుడు దేవతలతోనూ, రాక్షసులతోనూ జరిపే పోరాటాలు మనకు హనుమంతుని చర్యలను స్ఫురణకు తెస్తాయి.

ఒక్కొక్కప్పుడు భారతీయ కథలు యథాతథంగా చైనీస్ సాహిత్యంలో ఉదహరింపబడుతూ వచ్చాయి. ల్యుయు వాన్‌లింగ్ ఉదహరించిన నీతి కథ అలాంటి వాటిలో ఒక్కటి.

ఒకడు ఒక పిల్లిని యెంతో ప్రేమతో పెంచుకొంటుండేవాడు. దాని మీద తనకుగల ప్రేమకొద్దీ దానికి పులి అని పేరుపెట్టాడు. అలా ఉంటుండగా ఒకనాడతని స్నేహితుడొకడు వచ్చి, "పులి చాలా బలమైన జంతువే కావచ్చు. కాని అది డ్రాగన్ జంతువంత బలమైనది కాదు. కాబట్టి పిల్లికి డ్రాగన్ అని పేరు పెట్టు". మరొకరు వచ్చి, "డ్రాగన్ పులికంటే బలమైన జంతువే కావచ్చు. కాని అది స్వర్గానికి పోవాలంటే మేఘాల మీద వెళ్ళవలసి వస్తుంది. కాబట్టి డ్రాగన్ కన్నా మేఘాలే గొప్పవి. అందువల్ల నీపిల్లికి మేఘం అని పేరు పెట్టు" అన్నారు. "మేఘాలను వాయువు దూదిపింజల్లాగ యెగర గొట్టి వేస్తుంది. కాబట్టి మేఘాల కన్నా వాయువే గొప్పది. అందువల్ల వాయువు అన్న పేరు బాగుంటుంది" అని మరొకరన్నారు. "గాలి యెంత శక్తిగలదైనా గోడకు తాకినట్లయితే రెండవ వైపుకు వెళ్ళలేదు కాబట్టి పిల్లికి గోడ అని పేరు పెట్టితే బాగుంటుంద"నివేరొకమిత్రుడన్నాడు. "గోడ యెంతగట్టిదయినప్పటికీ ఎలుక దానిని తొడివేసినట్లయితే వట్టినే కూలిపోతుంది. కాబట్టి నీపిల్లికి ఎలుక అనిపేరు పెట్టు" అని ఒక పెద్దమనిషి అన్నాడు. చివరికి అతని పొరుగునఉన్న పెద్దమనిషి నవ్వుతూ ఇలా అన్నాడు: "ఎలుకలను పిల్లిపట్టి చంపెయ్య గలదు. కాబట్టి మీ పిల్లికి పిల్లిఅన్న పేరేఉండనివ్వండి, గాని వ్యక్తిత్వాన్నెందుకు పోగొట్టాలి?"

ఈ కథ మన ప్రపంచం అన్ని ప్రాంతాల్లోనూ కనబడుతుంది. కాని ఇది భారత దేశంలో పుట్టిందన్న విషయాన్ని అందరూ అంగీకరిస్తున్నారు. ఎందు వల్లనంటే యీ కథమనకు సంస్కృత భాషలోని "కథాసరిత్సాగరం"లోనూ "పంచతంత్రం"లోనూ కనబడుతుంది. భారతదేశం నుండి ఇది చైనా, జపానుదేశాలతోపాటు ప్రపంచం అన్ని ప్రాంతాలకూ పయనించింది.

ఏబ్ సవతి తల్లి పట్టిన పట్టుదల వదలలేదు. చివరకు ఆమె నెగ్గింది. అతను బడిలో చేరాడు. పుస్తకాలంటే అతనికి ప్రీతి ఎక్కువ సాగింది. కాని ఆయన తండ్రి కొడుకును పొలం పని కూడా చెయ్యమని బలవంతపెట్టేసాగాడు. అందుచేత ఆయన చదువు కుంటుపడింది. గట్టిగా ఒక ఏడాది పాటైనా పాఠశాలకు వెళ్ళలేకపోయారు. చేతికి దొరికిన ప్రతి పుస్తకాన్ని చదవటం ప్రారంభించారు. చదవడానికి ఒక ప్రత్యేక సమయం గాని, ఒక స్థలమని లేకుండా అదును దొరికినప్పుడల్లా పుస్తకాలతో కాలక్షేపం చేశారు. ఒక్కొక్కప్పుడు మైళ్ళ తరబడి నడిచి వెళ్ళి బారుగురి స్నేహితుల వద్ద పుస్తకాలు తెచ్చుకొని తిరిగి ఇచ్చివేస్తూండేవాడు. పగలంతా పొలంలో కష్టపడి వచ్చిన తర్వాత రాత్రి పూట తన ఇంటిలో నిప్పు సెగను కూర్చుని ఆ కుంపటి వెలుగులో కొయ్య పార మీద బొగ్గుతో వ్యాసాలు వగైరా వ్రాసుకొనేవారు పాలు నిండిపోయిన తర్వాత మొదటి పంక్తులు చెరిపివేసి, ఆ వ్యాసంకొనసాగించేవారు. ఇక పుస్తకాలు రాత్రిళ్ళు కూడా చదవడం గురించి వేరే చెప్పనవసరం లేదు.

అబ్రహాం లింకన్‌కు 19 సంవత్సరాలు నిండినవి. ఒక రోజున ఆయన ఒక పడవ మీద మిసిసిపీ నదిలో న్యూ ఆర్లియన్స్‌కు వెళ్ళారు. బానిసలు చేసే వారిని అక్కడ స్వయంగా తొలిసారిగా చూచారు. ఆయన జాలి గుండె కరిగిపోయింది. ఎంతో బాధపడ్డారు. అట్టి రోజులు సమీప పూర్వమే వాళ్ళ కుటుంబం కూడా పడుగురగా పనుగడ సాగించింది. ఇల్లినాయిలో మళ్ళీ కొత్తగా జీవనం సాగిస్తారు. అక్కడి నేల బాగుచేసుకొని సొంత ఇల్లు కట్టుకొన్నారు.

(మిగతా 5వ పేజీలో)

నవ యుగోస్లావియా నిర్మాత

మార్షల్ టిటో జీవిత విశేషాలు

[యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో రేపు హైదరాబాద్ వస్తున్నారు. ఈ సందర్భంలో పాఠకులు ఈ దిగువ వ్యాసాన్ని ఆసక్తితో పఠించగలరని ఆశిస్తున్నాం.

—సంపాదకుడు]

నవ యుగోస్లావియా నిర్మాత మార్షల్ టిటో యీ నెల 16వ తేదీ హైదరాబాద్‌కు వస్తున్నారు. యౌవనదశ నుండి ఆయన తీవ్రమైన విప్లవవాది ద్వితీయ ప్రపంచ సంగ్రామ కాలంలో యుగోస్లావియా అక్షరాజ్యాల ఆక్రమణ క్రిందికి వచ్చింది ఓటమితో దెబ్బతిని, నిరాశ, నిస్పృహలు అలముకొన్న తన దేశ ప్రజలను మేల్కొలిపి, ఉత్సాహవంతులైన కొందరు సహచరులతో కలిసి పనిచేసి ఆక్రమణ సైన్యాలను ఎదిరించి నిరంతరంగా పోరాడిన దేశభక్తుడు మార్షల్ టిటో. ప్రస్తుతం ఆయన తన దేశానికి అధ్యక్షుడు, సర్వసైన్యాధిపతి కూడా.

ఆయన పూర్తిపేరు జోజ్ యఫ్. బ్రోసిప్ టిటో. 1892 మే 25వ తేదీన క్రోషియా జిల్లాలో కుమ్‌రోవెక్ అనే గ్రామంలో జన్మించారు. 1907 నాటికి ప్రాథమిక విద్య, సెకండరీ విద్యలో కొంత భాగం పూర్తి అయింది. ఆ యేడే తాళాల వ్యాపారంలో ఎప్రెంటిస్‌గా చేరాడు. దానితో కార్మికోద్యమ సమస్యలలో ఆయనకు మొట్టమొదటిసారిగా ప్రవేశం కలిగింది.

1910 నుండి లోహ పరిశ్రమలో కార్మికుడుగా పుంటూ, కార్మికోద్యమంలో ప్రధాన పాత్ర వహించాడు లోహ కార్మికుల ఫెడరేషన్‌లో సభ్యుడు. క్రోషియా, డాల్మేటియాలలో సోషల్ డెమాక్రటిక్ పార్టీలో సభ్యుడు.

1913–14 మధ్యకాలంలో ఆయన సైన్యంలో పనిచేశాడు. మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభమైనప్పుడు సైన్యంలో నాన్ కమిషన్డ్ ఆఫీసర్‌గా వున్న సమయంలో యుద్ధ వ్యతిరేక వైఖరి కలిగి యున్నాడనే ఆరోపణతో ఆయన్ను అరెస్టు చేశారు. 1915 ప్రారంభంలో కార్పేథియన్ యుద్ధ రంగానికి పంపారు. ఆ యేడు వసంత కాలంలో ఆయన తీవ్రంగా గాయపడి, రష్యనులకు ఖైదీగా చిక్కారు. రష్యాలో అక్టోబరు విప్లవం జరిగిన సమయంలో యుద్ధ ఖైదీల రెడ్‌గార్డ్ సభ్యుడుగా ఓమస్క్‌లో ఒక ఏడాది ఉన్నాడు. ఓమస్క్ నగరం విప్లవ ప్రతిఘాతకుల చేతిక్కినప్పుడు 1920 వరకు అజ్ఞాతవాసం. మరుసటి సంవత్సరం మాతృదేశానికి వచ్చి కమ్యూనిస్టు పార్టీ సభ్యుడైనాడు. అప్పటికి అక్కడ పార్టీపై నిషేధం లేదు. దీనితో యుగోస్లావియా కార్మికోద్యమ రంగంలో ఆయన ప్రధాన పాత్ర వహించిన అధ్యాయం ప్రారంభమైంది.

కమ్యూనిజం సమర్థన

1920 నుండి 27 వరకు దేశంలో అనేకచోట్ల తిరిగి పనిచేశారు. లోహ కార్మికుల సంఘంలోనూ, నిషేధంలో వున్న కమ్యూనిస్టు పార్టీలోను వివిధ కార్యనిర్వాహక పదవులలో పనిచేశాడు. ఆనాటి పాలకులు పార్టీని 1920లో నిషేధించారు. 1927లో క్రాల్ జెవికా మిలిటరీ యార్డ్ సమ్మెను నిర్వహించిన నేరానికి ఆయనకు 7 నెలల శిక్ష పడింది. 1928లో జాగ్రెబ్ టవున్ కమిటీ కార్యదర్శిగా వున్నందుకు శిక్ష పడింది. ఆ యేడు ఆయన్ను కేంద్ర కమిటీ సభ్యుడుగా కోఆప్ట్ చేసుకోవడం జరిగింది. ఆయన్ను అరెస్టుచేసి 5 సంవత్సరాల శిక్ష విధించారు. విచారణ సందర్భంలో ఆయన బహిరంగంగా యుగోస్లావియా కమ్యూనిస్టు పార్టీ విధానాలను సమర్థించాడు.

లెపోగ్లావా, మారిబర్ జైళ్ళలో శిక్షా కాలం గడిపిన తర్వాత జైలుకి వచ్చి అజ్ఞాతవాసములోకి వెళ్ళాడు. అప్పటి నుండి ఆయన టిటో అనే మారు పేరుతో వ్యవహరించాడు. అదే సంవత్సరం యుగోస్లావియా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యనిర్వాహక వర్గ సభ్యుడైనాడు. 1934లో సెంట్రల్ కమిటీ బ్యూరో సభ్యుడుగా కొంత కాలం

(మిగతా 5వ పేజీలో)

సంక్రాంతి సందర్భంగా మా పోషకులందరికీ అభినందనలు

మీరా రెస్టారెంట్ (వెజిటేరియన్)

ముసాఫిర్ ఖానా ప్రక్కన, నాంపల్లి, హైదరాబాద్.

నేడే చూడండి! నేడే చూడండి!

శరత్ ఫిలిమ్స్‌వారి

పులిచేసిన పెళ్లి

సెలెక్ట్ టాకీస్ - బోలారం

ఆటల సమయాలు: 2-45, 6-00, 9-30

రోజ్ కరీంనగర్ హనుమాన్ మహబూబ్‌నగర్

(Cima) —పూర్ణా రిలీజ్—

నేడే చూడండి నేడే చూడండి

రాజశ్రీ వారి

సతీ అనసూయ

అంజలిదేవి, జమున, నుమ్మడి, రేలంగి

రీగల్— ఖైరతాబాద్

ఆటల సమయాలు: 2-45, 6-00, 9-30

(Cima) —రాజశ్రీ రిలీజ్—

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము చిట్ టెండర్ నోటీసు

రిజిష్టరైన కంట్రాక్టర్లు, ప్రసిద్ధ వహించిన సంస్థల వద్ద నుండి సీలు వేయబడిన టెండర్లు తామును మెహనరేవ్యక్కు మహబూబ్‌నగరము జిల్లా కోరబడుచున్నవి. టెండర్లు 17-2-59 సాయంత్రము 3-00 గంటల వరకు హైదరాబాదు ప్రధాన కార్యస్థానంగాగల మెదకి సర్కిల్ పి.డబ్ల్యు.డి సూపరింటెండింగ్ ఇంజనీరు గారిచే స్వీకరించబడును.

అదే రోజు సాయంత్రము 3-30 గంటలకు టెండర్లు తెరువబడును. టెండరుదార్ల అధికార ప్రతినిధులు హాజరగుదురు అనుమతించబడుదురు.

వ. నెం॥	వివరములు	
1.	కంట్రాక్టు పద్ధతి	పూర్తి కంట్రాక్టు
2.	బయానా ధనం మొత్తం	రూ॥ 4,450/-
3.	అగ్రిమెంటు బాండు ప్రాసుటకు సమయములో చెల్లించవలసిన సెక్యూరిటీ ధరావత్తు	రూ॥ 4,450/-
4.	పనిపూర్తిచేయవలసిన కాలపరిమితి	12 నెలలు

ప్లానులు, స్పెసిఫికేషన్లతో పాటు టెండరు పత్రములు దిగువ సంతకము చేసిన అధికారి కార్యాలయంలో 23-1-59 నుండి 14-2-59 వరకు ప్రతి ఒక సెట్టు ధన, అమ్మకము పన్నుతోసహా రూ॥ 25.50 రొక్కంగా చెల్లించి ఆఫీసు పనిదినము ఏదో ఒకరోజైనా ఉదయం 11 గంటలనుండి సాయంత్రం 5 గంటలవరకు పొందవచ్చును.

సం. మహమ్మద్ ఉస్మాన్,
సూపరింటెండింగ్ ఇంజనీరు, పి.డబ్ల్యు.డి.
మెదక్ సర్కిల్, హెడ్ క్వార్టర్స్ హైదరాబాద్.

4 వ దిగ్విజయ వారం

ప్లాజా PLAZA సికింద్రాబాద్ సెసిల్ బి. డీమిల్లీ సమర్పించు ఫోన్: 6555

ది టెన్ కమాండ్‌మెంట్స్

"THE TEN COMMANDMENTS"

ఆటల సమయాలు: ఉ॥ 10-15, 5-00, 9-15

4వ వారంలో కూడా ఎడ్వాన్స్ బుకింగ్ గలదు.

ప్రవేశ రుసుములు: డ్రెస్ సర్కిల్ రూ. 3-50, స్టాల్స్ రూ. 3-00, మొదటి తరగతి రూ. 1-80, రెండవ తరగతి రూ. 0-90

గమనిక: ఈ చిత్రం ప్రత్యేకంగా ప్లాజాలోనే ప్రదర్శింప బడుతుంది.

ది సిర్పుర్ లిమిటెడ్

సిర్పూర్-కాగజ్‌నగర్ (సెంట్రల్ రైల్వే)

మేనేజింగ్ ఏజంట్లు:-

బిర్లా బ్రదర్స్ ప్రయివేట్ లిమిటెడ్

మామూలు సహజ సిద్ధమైన సిల్కుకు పవిధంగానూ తీసిపోని రీతిని అసిటేట్ రేయన్ నూలును, ఇతర రకాల నూలును విలక్షణంగా తయారు చేసే ఆధునిక యంత్రం గల పరిశ్రమలలో అగ్రగణ్యమైనది

సుందరమైనవి మన్నికైనవి

తేలికైనవి * ప్రకాశవంతమైనవి

తూర్పు దేశాలలో ఎక్కడా కూడా అసిటేట్ పద్ధతిని సిల్కును తయారుచేసే ఫ్యాక్టరీ లేదన్నది గమనార్హం

ముద్రణ * ప్యాకింగ్

లేఖనము * ర్యాపింగ్‌లకు

సిర్పూరు కాగితమును

ఉపయోగించండి

ఆర్ట్ పేపర్, క్రోమోబోర్డులతో సహా అన్ని రకములైన కాగితములను తయారు చేయుదారు

క్రీమ్‌లెయిడ్, కలర్ ప్రింటింగ్

మా ప్రత్యేకత

ది సిర్పూర్ పేపర్ మిల్సు లిమిటెడ్

సిర్పూర్-కాగజ్‌నగర్, సెంట్రల్ రైల్వే

ఖరీఫ్ పంటలను హెచ్చించటానికి ఉద్యమం

ఈ సంవత్సరం దేశమంతటా ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 12

భారత ప్రభుత్వం ఈ సంవత్సరం "ఖరీఫ్" ఆహారధాన్యాలను హెచ్చుగా పండించే ఉద్యమం ప్రారంభిస్తుందని నేడు ఇక్కడ తెలియవచ్చింది.

గత సంవత్సరం సెప్టెంబరునాసంలో ప్రారంభించబడిన "రబ్బీ" ఆహారధాన్యాల ఉత్పత్తి ఉద్యమం బాగా సాగిందనీ, ఈ ఆహార ధాన్యాలు బాగా పండినవని తెలుస్తున్నది. ఆ ఉద్యమం ఫలప్రదమవడంవల్ల ఈ సంవత్సరం "ఖరీఫ్" పంటలఉత్పత్తికి ఉద్యమం ప్రారంభించదలుస్తున్నారు.

ఫిబ్రవరి, 6, 7 వ తేదీలలో వివిధ రాష్ట్రాల వ్యవసాయశాఖ మంత్రుల సభ జరుగనున్నది. ఆ సభలో ఖరీఫ్ (ఎండాకాలపు) ఆహారధాన్యాలను హెచ్చుగా పండించడానికి ఉద్యమం చేపట్టబడిన ఒక కార్యక్రమం తయారవుతుంది.

ఈ సంవత్సరం ప్రారంభించ దలుస్తున్న ఖరీఫ్ ఉద్యమం చాలావరకు గత సంవత్సరం సాగించబడిన "రబ్బీ" ఉద్యమం వంటిదే అయినా ఈ ఖరీఫ్ ధాన్యాల ఉత్పత్తి ఉద్యమం యూనియన్ భూభాగమైన ఢిల్లీ రాష్ట్రంతో సహా దేశమంతటినీ ఆవరిస్తుంది. రబ్బీ ఉద్యమం 8 రాష్ట్రాలలో మాత్రమే అమలుపరచబడింది.

మరొక ముఖ్య భేదమేమనగా, రబ్బీ ఉద్యమం గోధుమల ఉత్పత్తికి, కాయధాన్యాల ఉత్పత్తికిమాత్రమేపరిమితమై ఉండగా ఖరీఫ్ ఉద్యమంబియ్యంఉత్పత్తికి తొలిప్రాధాన్యంఇస్తుంది.జవర్, మొక్కజొన్న,బాజ్రా, రాగిధాన్యాల ఉత్పత్తికి గూడా ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

అనధికారుల తోడ్పాటుకు రబ్బీ ఉద్యమం ప్రాధాన్యం ఇస్తుంది ఇలాగే ఖరీఫ్ ఉద్యమంలోగూడా ప్రజల తోడ్పాటుకు ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. కృషీవలులకు ప్రోత్సాహం ఇవ్వబడుతుంది. ప్రచారంద్వారాను, పంటలపోటీలలోనెగ్గినవారికి బహుమానాలుఇవ్వడం ద్వారానూ, నూతన వ్యవసాయ పద్ధతులను అవలంబించడం ద్వారా పరిశోధనల ఫలితాలను భూమిలో ప్రయోగించడం ద్వారాను, ఇరిగేషన్ సౌకర్యాలను బాగా ఉపయోగించుకోడం ద్వారాను అధిక ఉత్పత్తి ఉద్యమంలో రైతులకు ఉత్సాహం కలిగించబడుతుంది.

ఈ ఉద్యమ ఉద్దేశాలను వివరిస్తూ భారత ప్రభుత్వం త్వరలో ప్రకటన ఈ క్రింది విధంగా ఉన్నది: అన్ని సౌకర్యాల ద్వారానూ, గత ఖరీఫ్ ఋతువులో కంటె హెచ్చు పంటలు పండించడం ఈ ఉద్యమ ఉద్దేశ్యమై ఉన్నది. అన్ని రకాల సాధన సంపత్తిని, అన్ని సంస్థల కృషిని సంపూర్ణంగా సమీకరించి "ఖరీఫ్" ఉత్పత్తిని హెచ్చుచేయడమే ఈ ఉద్యమోద్దేశం.ఉన్నతాధికారులు చేసే అజమాయిషీపైనను,నూతన పద్ధతుల నవలంబించి ఉత్పత్తిని హెచ్చుచేయడంలో రైతులకు ఈ అధికారులు కలిగించే ఉత్సాహంపైనను ఈ ఉద్యమ ఫలితాలు ఆధారపడి ఉంటవి. ఉత్పత్తి హెచ్చకపోతే తాము చేసే ప్రయత్నాలన్నీ నిరర్థకమౌతవని అందరూ గ్రహించేటట్లు చేయాలి. కనుక గ్రామాలయందు జరిగే పనులు, పరిశోధనాలయాలలో జరిగే పనులు పొలాలలో ఉత్పత్తి హెచ్చుచేయడానికి ఉపయోగపడేవిగా ఉండాలి అని ప్రకటన అంటున్నది.

అధికారులతోడ్పాటు అతిముఖ్యమని ప్రకటన తెలుపుతూ ఒక కార్యక్రమాన్ని తయారుచేసి దాన్ని అమలు పరిచే బాధ్యతను వివిధ స్థాయీలలో అనగా రాష్ట్ర, ప్రాంత, జిల్లాస్థాయి, గ్రామస్థాయికలలో ఉద్యమ కమిటీలకు ఒప్పజెప్పాలనీ, రబ్బీ ఉద్యమం కోసం యేర్పరచబడిన కమిటీలకు తోడు అవసరమయిన ప్రదేశాలలో కొత్త కమిటీలను యేర్పరచాలని కోరుతున్నది.

మేలు రకపు విత్తనాలు, ఎరువులు త్వరలో సప్లయి చేయాలని రయితులు పైర్లను చీడలనుండి రక్షించి చర్యలు తీసుకోవాలనీ, ఇరిగేషన్ సౌకర్యాలను పూర్తిగా వినియోగించు కోవాలనీ కోరుతున్నది.

ఇంతేగాక వ్యవసాయకులకు సకాలంలో అప్పులు ఇవ్వాలని, గ్రామ సహాయకుల సేవను, అనధికార సంస్థల సేవను వినియోగించు కోవాలని ప్రకటన అంటున్నది.

ఖరీఫ్ ఋతువులో రెండు పంటలు పండించడానికి ప్రోత్సాహం యివ్వాలని భారత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది. జపానీస్ పద్ధతి వల్ల మంచి ఫలితాలు కలిగిన ప్రాంతాలలో జపానీస్ పద్ధతిని అవలంబించాలని గూడా భారత ప్రభుత్వంవారు సూచించారు.

చిన్న మొత్తాల పొదుపుఉద్యమం

వరంగల్ మహిళలకు శ్రీమతి సుశీలా నాయర్ ఉద్బోధ

హైదరాబాద్, జనవరి 12

దుబారాఖర్చు చేయకూడదనీ, తమ ఆదాయంలో కొంతభాగాన్ని ఆదాచేసి చిన్నమొత్తాల పొదుపు పథకం పెట్టుబడి పెట్టాలని మహిళల పొదుపు ఉద్యమకేంద్ర సలహా బోర్డు అధ్యక్షురాలు శ్రీమతి సుశీలానాయర్, సభ్యురాలు శ్రీమతి జి. కే. హేడా గారు నిన్న వరంగల్‌లో జరిగిన బహిరంగ సభలో ఉద్బోధించారు. చిన్నమొత్తాల పొదుపుఉద్యమానికి దోహదం ఇవ్వడానికి యేర్పాటు చేయబడిన ఈ సభకు గవర్నరు సితీమణి శ్రీమతి లలితా సాచార్ అధ్యక్షత వహించారు.

కొంతడబ్బు వెనకవేసుకొని ముందు అవసరమైనప్పుడు ఉపయోగించుకోడానికి చిన్నమొత్తాల పొదుపుఉద్యమం తోడ్పడడంమాత్రమేగాక దేశ పునర్నిర్మాణ కార్యక్రమాన్ని అమలుపరచడానికిగూడా దోహద మిస్తుందని శ్రీమతి డాక్టర్ సుశీలానాయర్ అన్నది.

వరంగల్‌లో 41 క్రమం తప్పకుండా నెలకు 450 రూపాయలు చేస్తున్నారని సభలో వెల్లడించబడింది.

బౌరంగాబాద్ వద్ద చక్కెర మిల్లు కార్మికుల కొట్లాట

13 మందికి గాయాలు

బౌరంగాబాద్, జనవరి 12

ఇక్కడికి 30 మైళ్ళ దూరంలోఉన్న రఘునాథనగర్‌లోని గంగాపూర్ చక్కెర మిల్లుకు చెందిన కార్మికుల రెండు జట్ల మధ్య నిన్న జరిగిన సంఘర్షణలో 13 మంది గాయపడినారు. అందులో ముగ్గురు తీవ్రంగా గాయపడినారు.

రెండు జట్లువారు సుమారు 3 గంటలసేపు రాళ్లతో యుద్ధం చేసినట్టు తెలుస్తున్నది. ఫ్యాక్టరీ క్వార్టర్లలో కొన్నిటికి నిప్పంటించినట్టు కూడా తెలుస్తున్నది. పోలీసులు వచ్చి పరిస్థితిని అదుపులో పెట్టారు.

బయటనుంచి వచ్చిన కార్మికులకు, స్థానిక కార్మికులకు ఈ సంఘర్షణ జరిగినట్టు తెలుస్తున్నది. నియామకం విషయంలో స్థానికులకు ప్రాధాన్యత నివ్వాలనే కోరికను యజమానులు అంగీకరించకపోవటం ఈ ఘర్షణకు కారణమట.

"ప్రైమరీ స్కూళ్ళను కేంద్రం స్వాధీన పరచుకోవాలి"

మహబూబ్‌నగర్ ప్రాథమికోపాధ్యాయ సభ విజ్ఞప్తి

మహబూబ్‌నగర్, జనవరి 12

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రాథమిక ఉపాధ్యాయ సంఘ కార్యాలయమందు జనవరి 7 నాడు ప్రాథమిక ఉపాధ్యాయ దినోత్సవము శ్రీ పామిరెడ్డిగారి అధ్యక్షతన జరిగినది. ప్రాథమిక విద్యను కేంద్రం తనఅధీనములోకి తీసుకొనవలెనని, రాబోవు మండలికి ప్రాథమిక ఉపాధ్యాయులకు ఓటు నిచ్చు హక్కు నివ్వవలెనని తీర్మానించబడినది. ఈ సమావేశంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొనిరి. తేనీటి విందుతో సమావేశము ముగిసినది.

శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ (మధ్యలో ఉన్నవారు) అధ్యక్షతన భారత ప్రభుత్వంచే నియమింపబడిన స్త్రీ విద్య జాతీయ కమిటీ సభ్యులు రమ ప్రథమ నివేదికపై ఇటీవల న్యూఢిల్లీలో సంతకాలు చేసినప్పుడు తీసిన ఫొటో

మార్చిలోగా నుడికారాలు, సామెతలు గ్రంథాల ప్రచురణ

సాహిత్య ఎకాడమీ నిర్ణయం

హైదరాబాద్, జనవరి 13

సామెతలు, నుడికారాలకు సంబంధించిన రెండు పుస్తకాలను వచ్చే మార్చిలోగా అచ్చువేయాలని, వృత్తి పదకోశం తయారుచేసే కార్యక్రమాన్ని త్వరితగతిని సాగించాలని ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య ఎకాడమీ కార్యవర్గం నిర్ణయించినది.

ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ కార్యవర్గ సభ అకాడమీ అధ్యక్షులు డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి గారి అధ్యక్షతన నిన్న జరిగింది. శ్రీయుతులు విశ్వనాథ సత్యనారాయణ, చదలవాడ పిచ్చయ్య, కోశాధిపతి ఎమ్. ఎ. అబ్బాస్, విద్యాశాఖ కార్యదర్శి గ్విన్, ముల్లంపల్లి సోమశేఖర శర్మ, నార్ల వెంకటేశ్వరరావు,దివాకర్ల వెంకటావధాని, పి. నారాయణరెడ్డి, ఫజ్లుల్‌రహమాన్, అకాడమీ కార్యదర్శి చేపులపల్లి రామానుజరావు గారలు సభలోపాల్గొన్నారు. ప్రత్యేకాహ్వానంపై శ్రీ ఎన్. సరోత్తమరెడ్డిగారు సభలో పాల్గొన్నారు.

జనరల్ కౌన్సిలుకు సమర్పించవలసిన కార్యకర్మ నివేదికను, కోశాధిపతి బడ్జెట్ సూచనలను సభవారు ఆమోదించారు. కార్యవర్గంవారు యేర్పరచి ఉండిన కమిటీల కార్యకలాపాలు సమీక్షించబడినవి. సామెతల సంపుటాన్ని, నుడికారాల సంపుటాన్ని వచ్చే మార్చినాటికి ముద్రించాలని నిర్ణయించబడింది. ఉర్దూ కమిటీ కార్యకలాపాలనువచ్చే ఆర్థిక సంవత్సరంలోకూడా సాగించడానికి నిశ్చయించబడింది.

వృత్తి పదకోశాన్ని తయారుచేసే పనిని 1959-60 లో గూడా సాగించడానికి వ్యవసాయమూ, నేతలకు సంబంధించిన సంపుటాలను ముద్రించడానికి నిశ్చయించబడింది. ఈకోశాన్ని తయారుచేసే కర్తవ్యం ఆంధ్ర విశ్వవిద్యాలయంలో తెలుగు పండితులుగాఉన్న శ్రీ బి. పాచ్. కృష్ణమూర్తిగారికి ఒప్పజెప్పబడింది. కొలేషన్ల కోశాన్ని(ఉల్లేఖనలో) తయారుచేసే కర్తవ్యం శ్రీ నార్ల వెంకటేశ్వర రావ్ గారికి ఒప్పజెప్పబడింది. తిక్కన్న శబ్దప్రయోగాన్ని గురించి గ్రంథ రచనను కార్యవర్గం వచ్చే సంవత్సరం కొనసాగిస్తుంది.

వచ్చే సంవత్సరం బహుమతులు

1959-60లో ఈ క్రింది విషయాలకు బహుమతులు ఇవ్వడానికి కార్యవర్గం నిశ్చయించింది: "19వ శతాబ్దంలో తెలుగు వాఙ్మయ పరిణామం" కీ॥ శే॥ దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావ్ పంతులుగారి జీవిత చరిత్ర" ఈ విషయాలపై అకాడమీ చెందిన ఉత్తమ వాస్తు లిఖిత గ్రంథాలకు 2 వేల రూపాయలు బహుమానం ఇవ్వబడుతుంది.

జనరల్ కౌన్సిల్ నిర్ణయాలు

నిన్న డాక్టర్ బి. గోపాలరెడ్డిగారి అధ్యక్షతనుసమావేశమైన ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ జనరల్ కౌన్సిలు శ్రీ భమిడిపాటి కామేశ్వరరావుగారి నిర్యాణానికి సంతాపం వెలిబుచ్చింది. కీ॥ శే॥ కామేశ్వరరావుగారు కౌన్సిలు సభ్యులుగా ఉండేవారు.

అధ్యక్షుని ప్రారంభ ప్రసంగానంతరం కార్యదర్శి అకాడమీ కార్యకలాపాలను సమీక్షించే నివేదికను సమర్పించారు. కోశాధిపతి 1959-60 బడ్జెటును ప్రవేశపెట్టారు. నివేదికను, బడ్జెటును ఆమోదించారు.

సామెతల కమిటీ నుడికారాల కమిటీ కన్వీనర్లు శ్రీ విశ్వనాథ సత్యనారాయణ, శ్రీ నార్ల వెంకటేశ్వరరావు గారలు తమ కమిటీలు సాగించిన కార్యకలాపాలను సమీక్షించారు. ఈ సంవత్సరం మార్చినాటికి ఈ సంపుటాలను ముద్రించడమవుతుందని వారు సభవారికి తెలిపారు.

నన్నయ శబ్ద ప్రయోగ వివరణ కమిటీ కార్యకలాపాలను డాక్టర్ దివాకర్ల వెంకటావధానిగారు సమీక్షించారు. వృత్తి పదకోశరచన సందర్భాన జరిగిన కార్యకలాపాల విషయమై డాక్టర్ బి. ఎచ్. కృష్ణమూర్తిగారు పంపిన నివేదికను కార్యదర్శి సభవారికి చదివి వినిపించారు.

అకాడమీ కార్యకలాపాల విషయమైజరిగిన చర్చలలో ఈ క్రింది వారు పాల్గొన్నారు. శ్రీయుతులు నార్ల వెంకటేశ్వరరావ్, విశ్వనాథ సత్యనారాయణ, రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ, పెనుమత్స సత్యనారాయణరాజు, శేషశంకరస్వామి, వేమూరి ఆంజనేయశర్మ, చదలవాడ పిచ్చయ్య, రాయప్రోలు సుబ్బారావు, జమ్ములమడక మాధవరాయశర్మ, మల్లంపల్లి సోమశేఖరశర్మ, శ్రీమతి ఊటుకూరి లక్ష్మీకాంతమ్మగారలు మూడుగంటలు చర్చ జరిపిన తరువాత కార్యవర్గంవారు చేపట్టిన కార్యక్రమాన్ని జనరల్ కౌన్సిల్ ఆమోదించింది.

అహమ్మదాబాద్ కాల్పులు

అహమ్మదాబాద్, జనవరి 12

అల్లర్లకు దిగిన మూకలను చెదరగొట్టటానికిగాను, ఎక్కువ ఉపయోగకరం, తక్కువ ప్రమాదకరం అయిన బుల్లెట్లను (తుపాకిగుండ్లు) వాడతగునని భారత ప్రభుత్వం ఆమోదించినట్టు అహమ్మదాబాద్ కాల్పుల కేసులో ప్రభుత్వ పక్షాన వాదిస్తున్న న్యాయవాది శ్రీ దౌలత్ త్రివేది నేడు ఇక్కడ వెల్లడించారు.

భారతీయ విద్యాభవన్ సంస్కృత పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, జనవరి 13

హైదరాబాద్, సంస్కృత పరీక్షా ప్రబంధ సమితి 19వ అర్జీబరులో నిర్వహించిన భారతీయ విద్యాభవన్ వారి సంస్కృత పరీక్షలలో ఈ దిగువ అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు:

కోవిద్

ప్రథమశ్రేణి: 364.

ద్వితీయశ్రేణి: 365 నుంచి 368.

తృతీయశ్రేణి: 369.

సంస్కృత పరిచయ్

ద్వితీయశ్రేణి: 887 నుంచి 889

తృతీయశ్రేణి: 888.

సంస్కృతప్రవేశ

ప్రథమశ్రేణి: 3220 21 22 25 26 29 30 31.

ద్వితీయశ్రేణి: 3197 3200 01 09 10 11 14 15 16A 19 23 24 27 32 33 34 35 37.

తృతీయశ్రేణి: 3198 99 3203 04 05 06 07 08 12 13 16 18.

సంస్కృత ప్రారంభ

ప్రతిభలో ఉత్తీర్ణులైనవారు: 9275 9288 9302 9306 9308.

ప్రథమశ్రేణి: 9243 45 47 55 63 64 66 68 69 70 75 81 82 84 89 95 98 96 9303 04 05 09 12 13 14 16 17.

ద్వితీయశ్రేణి: 9246 49 50 51 52 59 60 65 67 74 77 78 83 85 86 87 93 98 9310.

తృతీయశ్రేణి: 9254 61 71 78 80 91 92 94.

హైదరాబాద్ కేంద్రం బహుమతి ప్రారంభ పరీక్షలో విశేష ప్రతిభకు ఉత్తీర్ణురాలైన కుమారిఅశా సంఘి ఇవ్వబడుతుంది.

ధరవరలు

కొత్తూరు సీతయ్య గుప్త దుకాణం

ఉస్మాన్‌గంజ్, హైదరాబాద్.
మంగళవారం 13-1-59

కొత్త సాంబర్లు	53-0-0 55-0-0
సన్న బియ్యం	65-0-0 73-8-0
దొడ్డు బియ్యం	50-0-0 51-8-0
బియ్యం అక్కుళ్లు	51-0-0 52-0-0
19 నెం. బియ్యం	51-0-0 53-0-0
గొస్తెబియ్యం	46-0-0 47-0-0
తెల్ల జొన్నలు	39-4-0 42-0-0
చట్టి "	32-12-0 33-12-0
పచ్చ "	33-8-0 —
పసుపు	54-8-0 62-0-0
కందులు	66-8-0 —
ఎర్రకందులు చి॥	62-0-0 63-14-0
పెసలు	54-0-0 62-0-0
మినుములు	51-0-0 53-5-0
శనగలు	69-0-0 71-0-0
ఉలవలు	30-7-0 30-9-0
తెల్లము	33-0-0 46-8-0
మిర్చి	90-0-0 160-0-0
చింతపండు	60-0-0 80-0-0
ఉల్లిగడ్డ	18-0-0 24-5-0
గోధుమలు	75-0-0 85-0-0
కుసుమలు	43-0-0 52-8-0
నువ్వులు	80-0-0 106-0-0
ఇలాతిపలుకు చి॥	55-0-0 57-8-0
ఇలాతిపలుకు పె॥	75-0-0 80-0-0
ఆముదాలు	57-0-0 59-0-0
పత్తిగింజలు	36-8-0 38-0-0
నూనె 12 సే॥	15-4-0 —
కందిపప్పు పె॥	88-0-0 90-0-0
కందిపప్పు చి॥	85-0-0 87-0-0
మినపపప్పు	66-0-0 68-0-0
పెసరపప్పు	78-0-0 88-0-0
శనగపప్పు	75-0-0 85-0-0
సిరశనగపప్పు	76-0-0 83-0-0
లంకపప్పు	72-0-0 73-0-0
ధనియాలు	56-4-0 72-10-0
ఇలాతికాయ	54-0-0 —

స్వల్పవ్యవధి గృహ నిర్వహణ కోర్సు

కోయంబత్తూరులో ప్రారంభోత్సవం

కోయంబత్తూరు, జనవరి 12

బొంబాయి, ఒరిస్సా, బెంగాల్, మైసూరు, ఆంధ్ర, కేరళ, మద్రాసు రాష్ట్రాల గృహనిర్వహణ విభాగాలలో అధ్యాపకులైనవారిని మాత్రం నిర్వహించబడుతున్న స్వల్పవ్యవధి గృహ నిర్వహణ కోర్సును కేంద్ర ఆహార ఉపమంత్రి శ్రీ ఎ. ఎమ్. థామస్ నేడు ప్రారంభోత్సవం చేశారు. స్థానిక అవినాశలింగం గృహనిర్వహణ కళాశాలలో పై ఏడు రాష్ట్రాలకు చెందిన సుమారు 30మంది అభ్యర్థులు రెండు నెలలపాటు శిక్షణ పొందుతారు.

స్నేహపూర్వక ఆదరణ...

మీ స్నేహితాన్ని చిరార్థముగా చేయటానికి ఒక అపూర్వమైన బహుమానం!

మంగారాం వారి,



జె.బి. గ్లూకోస్ బిస్కెట్లు

జె.బి.మంగారాం & కో.,
గ్వాలియర్ — హైద్రాబాద్. ఎ.పి.

టిలోన్ రేడియోలో జె. బి. మంగారామ్‌వారి కార్యక్రమం "సంగీత్ ఖజానా"లో ప్రతి ఆదివారం ఉదయం 10 గంటలనుంచి 10-45 గంటలవరకు సర్వోత్తమ హిందీ చిత్రాలలోని మధురసంగీతాన్ని విని ఆనందించండి.

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనంలో మా స్టాలును సందర్శించండి

విజయవంతంగా 4వ సంయుక్త వారం నడుస్తోంది!

"మాంగల్యం" అతి పవిత్రమైన బంధనం.... ఫలవంతునిచే ఏకంచేయబడిన రెండు జీవితాలు ఏ శక్తివల్ల దూరంకావు

అన్నపూర్ణా వారి

మాంగల్య బలం

నాగేశ్వరరావు, సావిత్రి, జేబా శిరీష, సూర్యకాంతం, కన్నాంబ, బి. వరలక్ష్మి, రేలంగి, రంగారావు, రమణమూర్తి, పుటుంబరావు, డాక్టర్ శివరామకృష్ణయ్య, వంగర

ప్యాలెస్ హైదరాబాద్ అజంతా సికిందరాబాద్ రామా వరంగల్

ఆటల సమయాలు: 2-30, 6-00, 9-30

(Trupix) - నవయుగ రిలీజ్ -

హైదరాబాద్ నగరంలో

భోజనానికీ, వసతికి

పెట్టినది పేరు

THE ROYAL HOTEL

ది రాయల్ హోటల్

నాంపల్లి స్టేషన్ ఎదుట

కొత్త భవనం ఫోన్: 34469

పాత భవనం ఫోన్: 5462

అణ్వాస్త్ర నిషేధంపై తనిఖీ ఏర్పాట్లు

పరిశీలన కేంద్రాల స్థాపనకు సంబంధించి రష్యా కొత్త సూచన

జెనీవా, జనవరి 12

అణ్వాస్త్ర పరీక్షల నిషేధానికి సంబంధించి ఇక్కడ జరుగుతున్న అగ్రరాజ్యత్రయ సమావేశంలో రష్యా నేడొక రాజీ ప్రతిపాదన నూర్గాన్ని సూచించినది.

అణ్వాస్త్ర నిషేధం జరిగిన తర్వాత ఒప్పందం ఉల్లంఘించబడినదీ, లేనిదీ తనిఖీ చేయటానికిగాను ఇట్టి ఆయుధాలను ఉత్పత్తి చేసే రాజ్యాలు తమ ప్రాంతాలలో పరిశీలనా కేంద్రాలను స్థాపించటానికి అనుమతించాలని రష్యా ప్రతిపాదించినది.

అణ్వాస్త్ర ప్రయోగాలను ఎలా అదుపులోవుంచాలన్న విషయమై పశ్చిమ రాజ్యాలు చేసిన మొదటి సూచనను అంగీకరించి, రాజీమార్గంలో అణ్వాస్త్ర రాజ్యాలు తమ ప్రాంతాలలో పరిశీలనా కేంద్రాల స్థాపనకు అంగీకరించాలని రష్యా ప్రతిపాదించినట్టు సోవియట్ అధికార ప్రతినిధి ఒకరు ఈవేళ చెప్పారు.

పరిశీలనా కేంద్రాల స్థాపనకు సంబంధించి క్రిందటివారం రష్యాఒక ప్రతిపాదన చేసినది. పరిశీలనా కేంద్రాల స్వరూప స్వభావాలు, సంఖ్య మొదలైన విషయాలు ఇందులో ప్రస్తావించబడినవి. పర్యవేక్షణ ఓట్లను గూర్చి, రేడియోయాక్టివ్ పదార్థాలను తీసుకువెళ్ళే విమానాల మార్గాలను గూర్చి పశ్చిమ రాజ్యాలు చేసిన సూచనలను కూడా రష్యా కొంతవరకు ఆమోదించినట్టు ఆయన తెలియజేశారు.

రష్యా చేసిన కొత్త ప్రతిపాదనకు బ్రిటన్ అమెరికా సూత్ర ప్రాయంగా అంగీకరించాయిగాని, పదజాలాన్ని మార్చాలని కోరాయి.

అణ్వాయుధ ప్రయోగ నిషేధానికి సంబంధించి ప్రాక్పశ్చిమ ఒప్పందానికి కట్టుబడే దేశాలన్నీ పరిశీలన కేంద్రాల స్థాపన మొదలైన వాటికి అంగీకరించాలని పశ్చిమ రాజ్యాలు కోరుతున్నాయి.

శనివారంనాడు ఐసెన్‌హోవర్‌తో మికోయాన్ చర్చలు

డల్లెస్ కూడా పాల్గొంటారట

వాషింగ్‌టన్, జనవరి 12

వచ్చేశనివారం మధ్యాహ్నం అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్‌తో రష్యా ఉపప్రధాని అనాస్టాస్ మికోయాన్ జరిపే సంభాషణలలో విదేశాంగ కార్యదర్శి జాన్ ఫాస్టర్ డల్లెస్ కూడా పాల్గొంటారు.

ఈవిషయాన్ని ప్రకటించిన ప్రెస్ కార్యదర్శి శ్రీ జేమ్స్ వాగెర్టీ ఇంకా ఎవరెవరు పాల్గొంటారో తమకు తెలియదన్నారు.

ఈసమావేశం ఇన్నిగంటలు జరుగుతుందని నిర్ణయించబడలేదని ఆయన అన్నారు.

విదేశాంగశాఖ తర్వాత జారీ చేసిన ఒక ప్రకటనలో శుక్రవారం ఉదయం మికోయాన్ డల్లెస్‌ను కలుసుకుంటారని, ఆయనకు డల్లెస్ విందు చేస్తారని తెలుపబడింది.

మికోయాన్ అమెరికా వాణిజ్య

వాతావరణ పరిశోధనలకు ఉపయోగపడే అంతరిక్ష కెమెరాలు

వాషింగ్టన్, జనవరి 12

తుపానులను, జనవరి 12 మేఘాలు క్రమ్ముకొనటాన్ని ఫోటో తీసే టందుకు వీలుగా ఎక్కువ ఎత్తుగా అంతరిక్షంలోనికి ఉపగ్రహాలను పంపి, తద్వారా వాతావరణ వివరాలను ముందుగానే తెలుసుకోవచ్చునని నౌకాదళ శాస్త్రవేత్తలు ధీమా చెప్పారు. అంతరిక్షంలోనికి 86 మైళ్ళవరకూ చొచ్చుకుపోయిన ఉపగ్రహంతో జతపర్చిన కెమెరా తీసిన సుస్పష్టమైన ఫోటోలను వారు ఒక పత్రికా సమావేశంలో ప్రదర్శించారు, వాతావరణంలోని వివిధ శక్తులు అంత ఎత్తున ఘాతికంగా ఎలా కదులుతున్నవో మానవుడు చూడటానికి ఇదే తొలిసారి. ఇంతవరకూ గాలిగుమ్మటాలకు కెమెరాలను అమర్చి అంతరిక్షంలోనికి పంపుతూండేవారు. కాని అవి 20 మైళ్ల ఎత్తువరకే వెళ్ళి వచ్చేవి. ప్రస్తుతం ఉన్న అవకాశాలకంటే ఇంకా నిర్దిష్టంగా వాతావరణ వివరాలు తెలియజేసే ఒక వాతావరణ పరిశీలక ఉపగ్రహాన్ని పంపించేటందుకు ఈ ప్రయోగాల ఫలితంగా లభించిన సమాచారం చాల ప్రయోజనకారిగా ఉంటుందని ఆ శాస్త్రవేత్తలు తెలియచేశారు.

రష్యా ప్రతిపాదనలపై నాటో శాశ్వత మండలి చర్చ

పారిస్, జనవరి 12

జర్మనీ శాంతి ఒడంబడిక గురించి రష్యా చేసిన ప్రతిపాదనలను చర్చించటానికి 15 దేశాల నాటో కూటమి శాశ్వత మండలి నేడిక్కడ సమావేశం జరిపినది. ఈ సమావేశంలో రష్యా ప్రతిపాదలపై సాధారణ చర్చ జరిగినదట.

కైరో, జనవరి 12

1951లో కైరోకు ఆగ్నేయ దిశలో ఉన్న "సక్కరా"–మృతులనగరం–లో ఒక పిరమిడ్‌ను కనిపెట్టిన ఈజిప్షియన్ పురావస్తు శాస్త్రజ్ఞుడు డాక్టర్ జకరియా గోనీమ్ నైలు నదిలో మునిగి చని పోయారు. పోలీసులు ఆయన మరణ కారణాలను పర్యాప్తు చేస్తున్నారు.

కార్యదర్శిని కూడా కలవచ్చని విదేశాంగశాఖ ప్రతినిధి లింకన్ లైట్ అన్నారు. ఈ సమావేశంలో వారు ఉభయదేశాల మధ్య వాణిజ్యాభివృద్ధి గురించి సంభాషణలు జరపటం సంభవమట.

అస్తోస్ భారతీయ కళాఖండాల ప్రదర్శనశాల

సుప్రసిద్ధ భారత విద్యావేత్త సర్ అస్తోష్ ముఖర్జీ పేరిట కలకత్తా విశ్వవిద్యాలయం 1937 వ సంవత్సరంలో భారతీయ కళాఖండాల ప్రదర్శనశాల నొకదానిని యేర్పాటుచేసింది. భారతీయ కళాఖండాలను ముఖ్యంగా వంగదేశపు కళాఖండాలను సేకరించి, భద్రపరచడమే దీనిని స్థాపించడంలో ఉద్దేశం.

వంగదేశపు పురాతన సాంస్కృతిక చరిత్రను తెలియజెప్పే రాతి యుగంనాటి పరికరాలు ఈ మ్యూజియంలోఉన్నాయి. బంకూరా, బంగార్, తామ్‌లూక్‌లలో దొరికిన ఆనాటి పాత్రలను ఈ మ్యూజియంలో భద్రపరిచారు. బెంగాలు, ఒరిస్సాలలో వర్ధిల్లిన జానపదకళలను సమగ్రంగా అభివర్ణించే వస్తువులు కూడా ఇందులో వున్నాయి. అదే ఒక విశిష్టత. గత రెండువేల సంవత్సరాలనుంచీ అనుస్యూతంగా వస్తున్న ప్రాచ్య భారతదేశపు కళా సంప్రదాయాలను అవి నిరూపిస్తున్నాయి. ఇప్పుడు ఈ కళా ఖండాల విలువ 30 లక్షల రూపాయలకు పైబడివుంది. గత ఇరవై ఏళ్ళలోనూ ఈ విశ్వవిద్యాలయం దాదాపు 30 వేల రూపాయల విలువైన కళాఖండాలను ఖరీదుచేసినవి, దేశంలో వసూలుచేసినవి, ఉదారంగా పైవేటు వ్యక్తులు ఇచ్చినవి కూడా ఈమ్యూజియంలో ఎన్నో కళాఖండాలుఉన్నాయి.

1938 నుంచి ఈ మ్యూజియం చరిత్రాత్మక ప్రాంతాలలో త్రవ్వకాలు సాగించడం నిరంతర కార్యక్రమంగా పెట్టుకుంది. వంగదేశపు చరిత్రలో అజ్ఞాతఘట్టాలను గురించి ఈ త్రవ్వకాలు కొత్త విశేషాలు తెలియజేస్తున్నాయి.

24 పరగణాలలో చంద్రకేతుఘర్ అనే ప్రాచీన రేవు పట్టణంవద్ద ఈ మ్యూజియం ఈ మధ్య త్రవ్వకాలు ప్రారంభించింది. అక్కడ 13 తరాల మానవులు నివసించారని ఆ త్రవ్వకాలవల్ల తెలుస్తోంది. అందులో అన్నిటికంటే పురాతనమైనది మౌర్యయుగానికి పూర్వంనాటిది. మౌర్యకాలంనుంచి గుప్తకాలంవరకూ ప్రజలు ఉపయోగించిన వస్తు సామగ్రికూడా దొరికింది. గత మూడేళ్ళలోనూ ఇంతవరకు అజ్ఞాతంగా వున్న మరో దాదాపు 12 ప్రాంతాలను కనుగొన్నారు. ఇవి కలకత్తాకు చుట్టుపట్ల 15 మైళ్ళ దూరంలో వున్నాయి.

రథారూఢుడై వున్న విష్ణువు బొమ్మను చెక్కిన రాగిపలక (ఇది సుందర్ బాన్స్‌లో దొరికింది. క్రీ. శ. 1198 నాటిది), పారిసాలో దొరికిన శివలింగేశ్వరుని కంచువిగ్రహం (క్రీ. శ. 11 వ శతాబ్దం) ఆగ్నేయాసియాలో కళలూ, శిల్పరచనా, ఏ విధంగా అభివృద్ధి చెందిందో వివరిస్తున్నాయి. ఇందులో ఉన్న మరికొన్ని విశిష్ట కళాఖండాలు ఇవి:–విష్ణువును నటరాజుగా చూపిస్తున్న చక్రం (సుందర్ బాన్స్‌లో దొరికింది), భారత దేశంలో యింతవరకూ దొరికిన కాగితం వ్రాతప్రతులలో అతి ప్రాచీనమైన ఒక ప్రతి. ఇందులో మహాయాన బౌద్ధమతాన్ని గురించి వుంది. క్రీ. శ. 1105 వ సంవత్సరంనాటిది. నేపాల్‌లో దొరికింది. అందులో బౌద్ధదేవతల ఎనిమిది సుందర వర్ణ చిత్రాలు కూడా వున్నాయి.

అధ్యాపకులు, కళాప్రియుల శిక్షణకోసం ఉపన్యాసాల పథకాన్ని కళా ప్రియత్వ తరగతులను, వేసవి తరగతులనూ ఏర్పాటు చేయడంతో ఈ మ్యూజియం ఉపయోగం మరింత ఎక్కువయింది.

ఈ చిత్రంలో అపురూపమైన నల్లరాతి చెక్కడం ఉంది. గరుడునిపై నృత్యం చేస్తున్న విష్ణువూ, వెనకాల సుదర్శన చక్రమూ ఉన్నాయి. విష్ణువును నటరాజుగా చిత్రించే విగ్రహం బహుశా ఇది ఒకటే. (సుందర్ బాన్స్ పశ్చిమబెంగాలు. క్రీ. శ. 11 వ శతాబ్దం).

వ్యభిచార నిర్మూలన సంఘం రాష్ట్ర శాఖకు కన్వీనర్‌గా శ్రీమతి హెడా నియామకం

హైదరాబాద్, జనవరి 12

నేడు ఇక్కడ జరిగిన ప్రముఖ సాంఘిక సేవకుల సభలో కేంద్రవ్యభిచార నిర్మూలన సంఘ రాష్ట్రశాఖకు శ్రీమతి జి. కె. హెడా కన్వీనర్‌గా నియమించబడింది. భారత దేశంలో వ్యభిచార నిర్మూలనకు ఈ సంఘం 40 ఏళ్ళనుంచీ పని చేస్తున్నది.

సంఘాధ్యక్షురాలు శ్రీమతి [illegible] అయర్ ఈ పదవికు సమావేశ [illegible] నారు.

ఈ సంఘ ఉద్దేశాలను, [illegible] శ్రీమతి నాగమ్మ వివరించి [illegible] వ్యభిచారాన్ని నిర్మూలించడం కోసం ప్రజల తోడ్పాటును [illegible] కలసిన అవశ్యకతను స్పష్టం చేశారు.

వ్యభిచార నిర్మూలనలోగాని కేంద్ర కార్యకర్తల కార్యకలాపాలకుగాని సంస్థ కార్యకలాపాలకుగాని సమర్థనీయం ఉండేటట్లు రాష్ట్ర సంస్థ చూస్తుంది.

ముక్తీరాబాద్ అభ్యుదయ యువక సమితి

హైదరాబాద్, జనవరి 12

అభ్యుదయ [illegible] సమితి [illegible] జనవరి 11 నాడు శ్రీ [illegible] గారి గృహంలో జరిగినది.

ఈ దినపు కార్యవర్గం [illegible] బడినది.

కేరళలో ముగ్గురు పోలీసు ఉద్యోగుల తొలగింపు

త్రివేండ్రం, జనవరి 12

మద్యపానం చేశారని, వ్యభిచరించారని, బహిరంగ ప్రదేశంలో (రెస్టోరెంట్‌లో) అసభ్యంగా ప్రవర్తించారని నేరాలు రుజువయినందున కేరళలో ఒక [illegible] డిప్యూటీ సూపరింటెండెంట్, ఇద్దరు సబ్‌ఇన్‌స్పెక్టర్లు ఉద్యోగంలో నుంచి తొలగించబడినారని నేడు అధికారికంగా ప్రకటించబడింది.

మూవట్టుపుళా అనే గ్రామంలో 1956 లో ఈ సంఘటన జరిగినది. విచారణ జరుగుతున్న కాలంలో వారిని తాత్కాలికంగా ఉద్యోగంలోనుంచి సస్పెండ్ చేశారు. నేరం రుజువయిన తర్వాత తొలగించారు.

జపాన్ మంత్రివర్గంలో ముగ్గురు కొత్తసభ్యులు

టోక్యో, జనవరి 12

జపాన్‌లో మంత్రివర్గంలో కొందరు సభ్యులు రాజీనామాలు ఇవ్వటంవల్ల ఏర్పడిన ఖాళీలను భర్తీచేయటానికి గాను ప్రధాని నోబుసుకే కిషి ఈరోజున ముగ్గురు కొత్త మంత్రులను నియమించారు.

అధ్యక్షులు:– ఎ. పట్టాభి రామారావు
ఉపాధ్యక్షులు:– [illegible] యాదగిరి
ప్రధాన కార్యదర్శి:– [illegible] యాదవ రెడ్డి
కార్యదర్శి:– సి. వి. మహేంద్రనాథ్
కోశాధికారి:– సి. హెచ్. శంకరయ్య.

మరి ఇరుగురు కార్యవర్గ సభ్యులు కూడా ఎన్నుకోబడినారు.

సంక్షిప్త వార్తలు

బొంబాయి, జనవరి 12

భారతదేశ పర్యటన జరుపుతున్న ఆస్ట్రేలియా విశ్వవిద్యాలయ విద్యార్థి బృందం నేడు పూనానుంచి ఇక్కడకు వచ్చినది.

* * *

బొంబాయి, జనవరి 12

వర్కింగ్ జర్నలిస్టుల వేతనాల సంఘం నిర్ణయించిన జీతభత్యాలను ఇండియన్ అండ్ ఈస్టరన్ న్యూస్‌పేపర్ సొసైటీ నేటి అసాధారణసమావేశంలో విమర్శించినవి. వెనుకటి వేజ్ బోర్డు నిర్ణయించిన వాటికంటె అధికమైన జీతాలను ప్రస్తుత సంఘం నిర్ణయించినదని విమర్శించబడినది.

* * *

అహమ్మదాబాద్, జనవరి 12

గత ఆగస్టు నెలలో జరిగిన అహమ్మదాబాద్ సోలిసు కాల్పులకు సంబంధించి నేడువాంఙ్మూలసేకరణ ప్రారంభమైనది.

* * *

పూనా, జనవరి 12

మహారాష్ట్ర గుజరాత్ జట్లమధ్య ఇక్కడ జరుగుతున్న రాంజీ ట్రాఫీ మాచ్ నేడు డ్రా అయినది.

* * *

టోక్యో, జనవరి 12

జపాన్ ప్రధాని శ్రీ నొబుసుకె కిషి మరి ముగ్గురు మంత్రుల నియామకాన్ని ఆమోదించారు.

* * *

న్యూయార్క్, జనవరి 11

క్యూబానూతన ప్రభుత్వం చట్టబద్ధమేనని, ప్రజాస్వామ్య వ్యవస్థస్థాపనే తమ లక్ష్యమనీ క్యూబావిప్లవ నాయకుడు శ్రీ ఫిడెల్ కాస్ట్రో నేడొక టెలివిజన్ ఇంటర్వ్యూలో స్పష్టంగాప్రకటించారు.

* * *

బెల్‌గ్రేడ్, జనవరి 11

అధ్యక్షుడు మార్షల్ టిటో భారతదేశ పర్యటనకు స్థానిక దినపత్రికలన్నీ అత్యధిక ప్రాధాన్య మిచ్చాయి.

* * *

న్యూఢిల్లీ, జనవరి 12

తూర్పుజర్మనీ ప్రధాని డాక్టర్ గ్రోటెవోల్ నేటి మధ్యాహ్నం ప్రధాని నెహ్రూను కలుసుకొని చర్చలు జరిపారు.

* * *

కలకత్తా, జనవరి 12

డల్హౌసీస్క్వేర్ ప్రాంతంలోఅమలులో ఉన్న 144 వ సెక్షన్ ధిక్కరించారన్న నేరంపై నేడు 48 మంది రూర్పు పాకిస్తాన్ కాందిశీకులు అరెస్టు చేయబడ్డారు.

○ ○ ○

లండన్, జనవరి 12

జర్మనీతో శాంతి ఒడంబడికకు సంబంధించి రష్యా చేసిన ప్రతిపాదనపై వ్యాఖ్యానించటానికి బ్రిటిష్ విదేశాంగ శాఖ నేడు కూడా నిరాకరించినది.

* * *

బ్రసెల్స్, జనవరి 12

గతవారం జరిగినఅల్లర్లను పురస్కరించుకొని బెల్జియన్ కాంగో రాజధాని లియోపోల్డ్‌విల్లికి 240 మంది పారాట్రూప్ సైనికులు పంపబడినట్టు ఇక్కడ రక్షణశాఖ నేడుప్రకటించినది.

* * *

వాషింగ్‌టన్, జనవరి 12

ఆకస్మిక దాడుల నివారణ చర్చలు తిరిగి "లాభదాయకంగా" ప్రారంభించటానికి వీలుగా ఒక ఉమ్మడి విధానాన్ని రూపొందించటం మంచిదని అమెరికా నిన్న రాత్రి విజ్ఞప్తి చేసినది.

○ ○ ○

బోన్, జనవరి 12

జర్మనీ శాంతి ఒడంబడికను గురించి రష్యా చేసిన ప్రతిపాదనకు సమాధానం వాటిని బొత్తిగా తిరస్కరించటమేనని పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ డాక్టర్ కోనార్డ్ అడనాయర్ నేడు అన్నారు.

○ ○ ○

లిస్బన్, జనవరి 12

గతసంవత్సరం జరిగిన పోర్చుగల్ అధ్యక్ష ఎన్నికలలో ఓడిపోయిన జనరల్ హంబర్టో డెల్గాడో లిస్బన్‌లోని బ్రాజిలియన్ రాయబార కార్యాలయాన్ని శరణు కోరినట్టు ఒక అధికార ప్రతినిధి నేడు తెలియజేశారు.

సైనిక క్రమశిక్షణను ఉల్లంఘించినందుకు ఈయనను గత మంగళవారంనాడు బలవంతంగా రిటైర్ చేయించారు. ఎన్నికలలో పోటీచేసి ఈయన క్రమశిక్షణను ఉల్లంఘించారని అభియోగాలు మోపి ఈయన్ను సేవనుంచి తొలగించబడింది.

పాకిస్తాన్‌నుంచి మాస్టర్ తారాసింగ్ స్వదేశాగమనం

లాహోర్, నవరి 12

అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్ [illegible] నిర్బంధం నుంచి విడుదలయి ఈరోజు సాయంకాలం అమృత్‌సర్ తిరిగి వచ్చారు.

మాస్టర్ తారాసింగ్ పాకిస్తాన్ వెళ్ళటం ఇదే తొలిసారి.

వచ్చే బడ్జెట్ సమావేశంలో వివిధ ప్రభుత్వ విధానాలపై లోక్‌సభ పరిశీలన

న్యూఢిల్లీ, జనవరి 13

ఫిబ్రవరిమొదలు 13 వారాలపాటు జరగే లోక్‌సభ బడ్జెట్ సమావేశంలో భారతప్రభుత్వం అనుసరిస్తున్న వివిధ విధానాలు–ఆర్థిక, ఆహార, ఎగుమతి, దిగుమతి ఇత్యాది విధానాలపై చర్చజరుప బడుతుంది.

పార్లమెంట్ సెంట్రల్ హాలులో ఉభయసభల సంయుక్త సమావేశంలో రాష్ట్రపతిప్రసంగం చేయటంతో బడ్జెటు సమావేశం ప్రారంభమవుతుంది. రాష్ట్రపతి ప్రసంగం ముగిసిన అరగంట తర్వాత ఉభయ సభలు విడివిడిగా సమావేశమై అధికార క్రమ పరిశీలన ప్రారంభిస్తారు.

1959–60 సంవత్సరపు సాధారణ బడ్జెట్‌ను ఫిబ్రవరి 28 నాడు ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ లోక్‌సభకు సమర్పిస్తారు. ఫిబ్రవరి 28 శనివారం గనక, శనివారంనాడు సాధారణంగా లోక్‌సభసమావేశంజరపదు గనక ఆరోజునలోక్‌సభ సాయంత్రంనాలుగంటలకు బడ్జెట్ సమర్పణకోసం ప్రత్యేకంగా సమావేశం జరుపుతుంది. గత మార్చిలో ఆర్థిక మంత్రి పదవిని స్వీకరించిన శ్రీ మొరార్జీ దేశాయ్ సిద్ధపరచిన తొలి బడ్జెటు ఇది.

రైల్వే బడ్జెటు సమర్పణకు తేదీ ఇంకా నిర్ణయింపబడలేదు. కాని అది ఫిబ్రవరి రెండవవారంలో సమర్పించబడవచ్చునని భావించబడుతున్నది.

ఈ సమావేశంలో ఎక్కువ కాలం బడ్జెటు పరిశీలనకు, ఆమోదానికి వినియోగించబడినప్పటికీ కొన్ని ముఖ్యమైన అధికార బిల్లులు కూడా పరిశీలించబడతాయి.

బొంబాయి విభజన సమస్య

రాష్ట్రపతి ప్రసంగంపై చర్చ సమయంలోను, హోంశాఖ డిమాండ్లపై చర్చ సమయంలోను బొంబాయి రాష్ట్ర విభజన సమస్య లేవనెత్తబడగలదని తెలుస్తున్నది.

రాష్ట్ర ఎగువసభ సమావేశం

ఫిబ్రవరి 20 వ తేదీన ప్రారంభం

హైదరాబాదు, జనవరి 12

గత సంవత్సరం డిసెంబరు 20వ తేదీన వాయిదా పడిన ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశం ఫిబ్రవరి 20వ తేదీన సాయంకాలం 5–30 గంటల నుంచి జుబిలీ బిల్డింగ్స్‌లోని కౌన్సిల్ హాలులో తిరిగి ప్రారంభమౌతుందని రాష్ట్ర లెజిస్లేచర్ అసిస్టెంట్ కార్యదర్శి శ్రీ సి. పద్మనాభన్ ప్రకటిస్తున్నారు.

ఉత్తమ నాటకాలకు బహుమతులు

బొంబాయి ప్రభుత్వ నిర్ణయం

బొంబాయి, జనవరి 12

మరాఠీ, గుజరాతీ భాషలలో పిల్లలకోసం, పెద్దలకోసం వ్రాసిన ఉత్తమ నాటకాలకు, హిందీలో పిల్లలకోసం వ్రాసిన నాటకాలకు బహుమతులు ఇవ్వాలని బొంబాయి ప్రభుత్వం నిర్ణయించినది.

నాటక కళను ప్రోత్సహించటానికి ఉద్దేశించబడిన ఈ బహుమతులు ఈ విధంగా ఉంటాయి: రు. 2,500, రు. 1,500, రు. 1,000, రు. 500. మరాఠీ నాటకాలకు నాలుగు, గుజరాతీ నాటకాలకు నాలుగు బహుమతులు ఇవ్వబడతాయి. పిల్లలకోసం వ్రాసిన నాటకాలకు (మూడు భాషలలో) ఇవ్వబడే బహుమతులు ఈవిధంగా ఉంటాయి: రు. 1,000, రు. 500, రు. 250.

బాల జ్యోతి
టిబి, స్కిన్ వ్యాధులకు చికిత్స నిపుణ
విద్యా అప్పల సర్వయ్య వైద్యుడు,
కొత్తపేట్ల వద్ద, విజయవాడ-1

ఎస్. బజరంగ్‌దాస్ & కో
గుజ్జార్ మహల్, హైదరాబాద్
ఫోన్: 5907

శుక్రవారం 16-1-59 న విడుదల!
మార్స్ అండ్ మూవీ సమర్పించు
డాగ్
(సరిక్రొత్త కాపీ)
దిలీప్‌కుమార్, నిమ్మి, ఉషారాణి
కమల్ - హైదరాబాద్
(Trupix)

6 వ దిగ్విజయ సంయుక్త వారం!

కృష్ణకుమారి, బాలయ్య, గుమ్మడి, రాగిణి, నాగయ్య, సంధ్య, రమణారెడ్డి.

సాగర్ హైదరాబాద్ రాజేశ్వర్ సికిందరాబాద్

మార్కండేయ
వరంగల్

ఆటల సమయాలు: 2-30, 6-00, 9-30

(Trupix) — చమ్రియా రిలీజ్ —

విజయవంతమైన 4 వ సంయుక్త వారం!
పారిజాత పిక్చర్స్ వారి
ఫిర్ సుభహ్ హోగి

తారాగణం: రాజ్‌కపూర్, మాలాసిన్హా, రెహమాన్, నజీర్, నిరూపారాయ్, జగదీష్ సేఠి, కమల్ కపూర్, నానా పల్సీకర్
నిర్మాత, దర్శకుడు: రమేష్ సైగల్ సంగీతం: ఖయ్యాం
రాయల్ హైదరాబాద్ లిబర్టీ హైదరాబాద్
ఆటల సమయాలు: 3-30, 6-30, 9-30
(TRUPIX — శ్రీ సాయి ఇంటర్నేషనల్ రిలీజ్ —

మైమరపించే మధురమైన పరిమళయుతమైన అగర్‌బత్తీలను సమర్పించటంలో 1958 అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనంలో మొదటి బహుమతిని గెలుచుకున్న మెట్రో అగర్‌బత్తీ కంపెనీ హైదరాబాద్ యజమాని శ్రీ [illegible] తమ మొదటి బహుమతిని [illegible] ఆస్ట్రేలియాలో ఇటీవలనే భారత రాయబారి సతీమణి [illegible] స్వీకరిస్తున్నప్పుడు తీసిన ఫోటో చిత్రం. ఈ సంవత్సరం ఎగ్జిబిషన్‌లో కూడా మెట్రో అగర్‌బత్తీ కంపెనీ వారి స్టాలు అపురూప కళాఖండంగా అన్ని ఇతర స్టాలుపైనా [illegible] ఎగ్జిబిషన్‌ను చూడవచ్చి వచ్చే ప్రేక్షకులను విశేషంగా [illegible] వారి మన్ననలను పొందుతున్నది.

మూడవసారి యుద్ధ విరమణ ఒప్పందం ఉల్లంఘన

పథారియా ప్రాంతంలో మళ్లీ పాకిస్తాన్ సైనికుల కాల్పులు

సిల్చార్, జనవరి 12

పథారియా అడవులలోని హార్తకోల్లా బాట్‌పోస్ట్ ప్రాంతంపై నిన్న రాత్రి పాకిస్తాన్ సైనికులు కాల్పులు జరిపినట్టు నేడు ఇక్కడ అధికారికంగా ప్రకటించ బడినది.

యుద్ధ విరమణ ఒప్పందాన్ని పాటించటానికిగాను భారత సైనికులు ఎదురు కాల్పులు జరపలేదు.

పాకిస్తాన్ సైనికులు అకారణంగా కాల్పులు జరిపినందుకు కచార్ డిప్యూటీ కమిషనర్ తూర్పు పాకిస్తాన్ అధికారులకు ఆక్షేపణ తెలియ జేశారు.

డిసెంబర్ 28వ తేదీన యుద్ధ విరమణ ఒప్పందం అమలులోకి వచ్చిన తర్వాత పాకిస్తాన్ సైనికులు దానిని ఉల్లంఘించి కాల్పులు జరపడం ఇది మూడవసారి.

డాక్టర్ ఎన్‌క్రూమా ఆక్రా జేరిక

ఆక్రా, జనవరి 12

ఈజిప్టు, భారత దేశాలలో మూడు వారాలు పర్యటించి ఘనాప్రధాని డాక్టర్ క్వామే ఎన్‌క్రూమా నేడు స్వదేశం చేరుకున్నారు.

డాక్టర్ ఎన్‌క్రూమా ప్రయాణించిన బి.ఓ.ఎ.సి. విమానం ఇక్కడ విమాన నిలయంలో దిగిన వెంటనే ఘనా ప్రజలు పెద్ద పెట్టున హర్షధ్వానాలతో ఆయనకు సుస్వాగతమిచ్చారు.

సైనిక వందనం స్వీకరించిన తర్వాత ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన వేదికపై నుంచి ఆయన ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.

శూలహరణి

పరిణామ శూలకు లేక కడుపు నొప్పులకు ప్రసిద్ధి గాంచిన దివ్యౌషధం. పై వ్యాధి ఎన్ని సంవత్సరముల నుంచి యున్నప్పటికీ, ఎంత సోడా ఉప్పు సేవించి యున్నప్పటికీ, ఏ వయసులో యున్నప్పటికీ, కాగుచేయబడును. ఆపరేషన్ అవసరము లేదు. 15 రోజుల ముందు ఖరీదు రు. 20/- ముందుగా రు. 5/- అడ్వాన్సు పంపవలెను.

అనుభవ వైద్యశాల

నెల్లూరు—ఫోన్ నెం: 71

బ్రాంచ్: 177, గోవిందప్పనాయక్ వీధి మద్రాసు-1. స్టాకిస్టులు: ది పాపులర్ డిస్పెన్సింగ్ మాన్యుఫాక్చరింగ్ కెమిస్ట్స్ స్టేషన్ రోడ్ సికింద్రాబాద్

(Supreme)



ప్రెసిడెంట్ వెజిటబుల్ హేరాయిల్, స్నోటాల్కం పౌడర్లు అత్యంత శ్రేష్టమైనవని నీ నీ కాంతి "అంజలి" చెప్పుచున్నది

తయారు చేయువారు:—

రతన్ ట్రేడింగ్ కంపెనీ, మద్రాసు-1

ఉ.భా.పా. ప్రదర్శనంలో మా 24,25 నెంబరు స్టాల్సువద్ద ప్రెసిడెంట్ వస్తువులను కొనే వారికి ఒక ఆకర్షణీయమైన క్యాలెండరు ఉచితం.

నవ యుగోస్లావియా నిర్మాత

(2వ పేజీ తరువాయి)

వియన్నాలో వుండి పనిచేశారు. తిరిగి నేశానికి వచ్చాడు. ఆ సంవత్సరం చివరలో రహస్యంగా మాస్కో వెళ్ళి కొమింటర్న్ బాల్కన్ సెక్రటేరియట్‌లో పనిచేశాడు. 1936లో తిరిగి స్వదేశాగమనం. కేంద్ర కమిటీఆర్గనైజేషనల్ సెక్రటరీ అయినాడు. 1937లో సెక్రటరీ జనరల్, సిద్ధాంత, రాజకీయ, వ్యవస్థారంగాలలో పార్టీనిస్థిరపరచాడు. ఆ కాలంలో ఆయన తీసుకున్న చర్యలు యుగోస్లావియా కార్మికోద్యమ చరిత్రలో అతి ప్రధానమైన ఘట్టాలు. నూతన రాజకీయ వ్యవస్థా నిర్మాణానికి అవి దోహదం చేశాయి.

1940లో టిటో నాయకత్వం క్రింద. నవ యుగోస్లావియా కమ్యూనిస్టుపార్టీ మహాసభ చాలా క్లిష్ట పరిస్థితుల్లో జరిగింది. దండెత్తి వస్తున్న నాజీ సైన్యాలకు వ్యతిరేకంగా జరుపవలసిన పోరాటం గురించి, ఆ సభలో ప్రజానీకానికి ఆదేశాలు ఇవ్వబడినవి. పార్టీ నాయకత్వం మారింది. టిటో నాయకుడైనాడు. ఆ యేడే ఆయన దేశ రక్షణ దళానికి నాయకత్వం వహించిన మిలిటరీ కమిటీని కూడా తన ఆధ్వర్యంలో నడిపాడు.

ఆక్రమణ పథంలో

1941 ఏప్రియల్ 6వ తేదీన జర్మనీ యుగోస్లావియా మీద దండయాత్ర ప్రారంభించింది. 12 రోజుల్లో దేశమంతటినీ ఆక్రమించింది. ప్రభుత్వం దేశం విడిచి పారిపోయి దేశరుతుగా యుగోస్లావియా సైన్యం లొంగిపోయింది.

కాని యుగోస్లావియా కమ్యూనిస్టు పార్టీ మాత్రం లొంగిపోలేదు. 1941 జూలై 4వ తేదీన సెక్రెటరీ జనరలైన టిటో నాయకత్వాన కమ్యూనిస్టు పార్టీ విప్లవ తీర్మానంచేసి, సాయుధ విప్లవానికి సన్నద్ధులు కండని ప్రజలకు పిలుపు యిచ్చింది.

ఆరంభంలోనే ప్రజావిముక్తి దళాలకు 1941 లో విజయాలు లభించాయి. దానితో అక్షరాజ్యాల దురాక్రమణ పథకం తల్లకిందులైంది. ఈ ప్రజా విప్లవ ప్రతిఘటనోద్యమం టిటో నాయకత్వాన జరిగింది. అప్పుడే ప్రజా విముక్తి సైన్యం నిర్మించ బడింది. నవ యుగోస్లావియా నిర్మాణానికి అంకురార్పణ జరిగింది. 1941 డిసెంబరు 22వ తేదీన యెట్టమొదటిసారిగా రడ్ అనే చిన్న పట్టణంలో ప్రొలిటేరియన్ బ్రిగేడ్ ఏర్పాటైంది దీని తర్వాత యింకా చాలా పెద్దపెద్ద సైనిక దళాలు ఏర్పాటు చేయబడినవి.

1942 చివరకు ప్రజాసైన్యం, పార్టీ జాన్ దళాలు కలిసి దేశంలో చాలా భాగం విముక్తి చేశాయి. 1942 నవంబరులో బిహాక్ పట్టణంలో అంచే విముక్త మండలంలో ప్రతిఘటనోద్యమంలో పాల్గొంటున్న ప్రజా ప్రతినిధులు సమావేశమైనారు. ఈ సమావేశంలోనే, విశాల ప్రాతిపదికపై ప్రజా ప్రాతినిధ్యం లభించునట్లుగా ఫాసిస్టు వ్యతిరేక ప్రజా సంఘటన కౌన్సిల్ ఏర్పాటు చేయబడింది. ఈ కౌన్సిల్ రెండవ సమావేశం 1943 నవంబరులో 29 జాజ్స్ అనేచోట జరిగింది. అప్పుడు ఫెడరల్ పద్ధతిలో నవ యుగోస్లావియా ప్రభుత్వ నిర్మాణానికి అంకురార్పణ జరిగింది. టిటోకు మార్షల్ అనే బిరుదు యిచ్చారు. విజయవంతంగా మిలిటరీ, రాజకీయ రంగాలలో కృషి చేసినందుకు చిహ్నంగా ఆయనకు ఆ గౌరవం దక్కింది. అంతేకాక జాతీయ విముక్తి సంఘం అధ్యక్షుడుగా టిటో ఎన్నికైనాడు. ఈ విముక్తి సంఘమే తాత్కాలిక ప్రభుత్వంగా వ్యవహరించింది

రిపబ్లిక్ ప్రకటన

1945 మార్చిలో టిటో-సుబాసిక్ అగ్రిమెంటు ద్వారా ఆయన ప్రభుత్వ అధ్యక్షుడైనాడు. 1945 నవంబరు 29 తేదీన రాజ్యాంగ నిర్ణయ సభ ఎన్నికల అనంతరం, సభా ప్రథమ సమావేశంలోనే యుగోస్లావియా ఫెడరల్ రిపబ్లిక్ ప్రకటించబడినది టిటో అధ్యక్షుడుగా ఎన్నికైనారు 1953 జనవరిలో కొత్తగా ఎన్నికైన ఫెడరల్ ఎసెంబ్లీ సమావేశంలో మళ్ళీ ఆయన అధ్యక్షుడుగా ఎన్నికైనారు. 1954 లో రెండవసారి, 1958లో మూడవసారి మార్షల్ టిటో యుగోస్లేవియా అధ్యక్షుడుగా ఎన్నికైనారు

బయటి నుండి విపరీతమైన రాజకీయ ఒత్తిడులు వస్తున్న క్లిష్ట పరిస్థితుల్లో కూడా మార్షల్ టిటో ప్రభుత్వానికి సారథ్యం వహించి నేర్పుతో చాకచక్యంతో నడిపాడు. ముఖ్యంగా 1948 లో కోమిన్‌ఫారం తీర్మానం జరిగిన తర్వాత, అంత ఒత్తిడిలోనూ చలించకుండా ఆయన ప్రభుత్వాన్ని జాగ్రత్తగా నిర్వహించాడు.

సోషలిస్టు ప్రజాస్వామ్యం

అనేక కష్ట నష్టాల కోర్చి, గత యుద్ధానంతరం యుగోస్లేవియా అనేక సత్ఫలితాలను సాధించింది. యుద్ధంలో ధ్వంసమైపోయిన దేశాన్ని పునర్నిర్మించుకునే పని అనతి కాలంలోనే సాధించబడింది. సాంఘికంగా విప్లవాత్మకమైన మార్పులు ప్రవేశ పెట్టారు. పరిశ్రమలు విరివిగా అభివృద్ధిచెందుతూ వైశాల్యోదయం సాధించబడుతున్నది. ప్రజల విద్యా, విజ్ఞాన స్థాయిలను పెంచటానికి అవిరళమైన కృషి జరుగుతోంది. ప్రభుత్వాధికార వికేంద్రీకరణ పద్ధతి అమలు జరిగింది నూతన, ఉన్నత సోషలిస్టు విలువలు వికసించటానికి, తద్వారా దారి సుగమమైంది. ఈ నాడు యుగోస్లేవియాలో స్వపరిపాలన పద్ధతులు ప్రజల్లో బాగా వ్యాపించినవి. ఆ సంస్థలలో ప్రజలే పాలకులుగా ప్రభుత్వాధికారాన్ని చెలాయిస్తున్నారు. దీని కొరకు అనేక రకాల ప్రజాస్వామిక పద్ధతులు అనుసరించబడినవి. ఉత్పత్తి శక్తులు ఉత్పత్తిదారుల యాజమాన్యంలోకి వచ్చినవి.

యుగోస్లేవియా విదేశాంగ విధానం ముఖ్యంగా వివిధ జాతుల స్వేచ్ఛ, స్వాతంత్ర్య, సమానతా, రక్షణ, ప్రపంచ శాంతి, వివిధ దేశాల ఆంతరంగిక సాంఘిక విధానాలలోనిమిత్తం లేనిసహజీవనం మొదలగునిద్ధాంతాల మీదఆధారపడివుంది. బ్రిటన్, భారత దేశం, బర్మా, గ్రీస్, టర్కీ, యిథియోపియా, ఈజిప్టు ఫ్రాన్సు, రష్యా,రుమేనియా మొదలగు దేశాలను టిటో లోగడనే సందర్శించారు. అదే విధంగా ఇండియా, యిథియోపియా, బర్మా, గ్రీస్, టర్కీ, కాంబోడియా, యిండోనీషియా, రష్యా, ఈజిప్టు,రుమేనియా, వియత్నాం,మంగోలియా, పోలండ్, ఎమెన్, డెన్మార్కు, నార్వే, వగైరా దేశాల ప్రభుత్వాధినేతలను లేక ప్రధానులకు ఆయన తన దేశంలో స్వాగతం ఇచ్చారు.

యుద్ధ కాలంలో, శాంతి కాలంలో కూడా ఆయన చేసిన మహత్తర కృషి నిమిత్తం ప్రజావీరుడు అనే పతకం ఆయనకు బహూకరించ బడింది. యిరాక యుగోస్లేవియా దేశంలోనూ, విదేశాలలోనూ ఆయనకు అనేక బిరుదు పతకాలతో ఆయన సన్మానింపబడినారు.

సంపాదకీయము

ఆఫీసులలో జాప్యం

ఆర్యా!

ఆంధ్ర ప్రదేశ్ స్థానిక స్వపరిపాలన శాఖామాత్యులు శ్రీ సంజీవయ్యగారు అనంతపూర్ జిల్లా పెనుకొండలో నిష్ఠపటంగా ప్రసంగించి దేశానికి గొప్పసేవ చేశారు. అభివృద్ధి ఖర్చు తగ్గడానికి పరిపాలనా యంత్రాంగంలోని లోపాలు, ఉత్తరువులను అమలు పరచడంలో విపరీతమైన ఆలస్యము, అవినీతి, కార్యాలయాలలో కాగితాలను పడవేసి పెట్టడమూ కారణాలని ఆయన స్పష్టంగా అన్నారు. మంత్రి పేర్కొన్న లోపాలు ప్రజలకు చాలా కాలంగా తెలిసినవే గాని, క్రొత్తవేమీ కాదు. ఐనప్పటికీ రాష్ట్ర మంత్రివర్గంలో బాధ్యత వహించిన ఒక సభ్యుడు బహిరంగంగా ఈ లోపాలను పేర్కొన్నప్పుడు భయ భ్రాంతి కలిగించే ప్రాముఖ్యం వాటికి కలుగుతున్నది.

పరిపాలనాసంబంధమైనవిషయాలలో అనవసరంగా జరుగుతున్న ఆలస్యాన్ని చూచీచూడకుండా ఉండి, పరిస్థితి అదుపుమీర పోనిచ్చినందుకుమధ్యప్రదేశ్ ప్రభుత్వాన్ని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు బహిరంగంగా విమర్శించాడు. పరిపాలనా సంబంధమైన ఇట్టి ఇబ్బందులను ఇతర రాష్ట్రాలు గూడా కొన్ని ఎదుర్కొంటున్నవనే విషయం మనకేమి సంతృప్తి కలిగిస్తుంది?

ఈ గొప్ప లోపాలను తొలగించడానికి ప్రభుత్వమేమి చేస్తున్నదో శ్రీ సంజీవయ్యగారు తెలిపినట్లయితే బాగా ఉండేది. ఆయన అలా చేయకపోవడం వల్ల పరిపాలనలో లోపాలకు ఆయన పాతసాకులే ఏకరువు పెడుతున్నారని ప్రజలు భావించవలసి వస్తున్నది. రెవెన్యూ బోర్డు అనవసరమని, దాన్ని రద్దు చేయాలనీ చేయబడిన సూచన సమష్టి మద్రాసు రాష్ట్రంలోనూ, తరువాత ఆంధ్ర రాష్ట్రంలోనూ గూడా అనేకసార్లు పరిశీలించ బడింది. రెవెన్యూబోర్డును రద్దుచేసినా అదిచేసే పనులను మరొక వ్యక్తో, సంస్థలో నిర్వర్తించవలసి ఉన్నదనీ, రెవెన్యూబోర్డును రద్దుచేసినంత మాత్రంచేత కలిగే ప్రయోజనమేమి ఉండదని భావించ బడింది

ఉద్యోగపరిస్థితులు, జీతాల పరిస్థితుల అసంతృప్తికరంగా ఉండడమూ, సర్దుబాటుల ఏకీకరణ వల్ల కష్టాలు కలగడమూ ప్రభుత్వోద్యోగుల ముదకొడితనానికీ ఉదాసీన భావానికీ చాలావరకు కారణాలని స్పష్టమవుతున్నది. అసంతృప్తులై ఉన్న ఈ ఉద్యోగులకుతోడు క్రొత్తవారిని చేర్చుకోడానికి బదులు వివిధ ప్రభుత్వశాఖలలోనూ, వివిధ స్థాయిలలో శిక్షణ కోర్సులు యేర్పాటుచేసి తమ క్రింది పనిచేసే అధికారులు బాగా పనిచేసేటట్లు చూడడం ప్రభుత్వ కర్తవ్యం. వారి పరిస్థితులను అభివృద్ధిచేసి పట్టయితేవారు ఇప్పటికంటె సమర్థంగా పనిచేస్తారనడానికి, ఎక్కువ పనిచేస్తారనడానికి ఎట్టి సందేహమూలేదు. ఇలా చేసినట్లయితే ఖర్చు తగ్గించడానికి, ఉద్యోగుల సమర్థతను పెంచించడానికి గూడా అవకాశం ఉంటుంది. ప్రతిభావంతులైన యువకులు అభివృద్ధికి అవకాశాలులేని ప్రభుత్వోద్యోగాలలోనికి మూగడంకంటె లాభదాయకమైన ఇతర పనులు చూచుకుంటే బాగా ఉంటుంది.

టి. లక్ష్మీకాంతమ్మ

ఎమ్. ఎల్. ఏ., హైదరాబాద్.

ఆకాశవాణి

గురువారం, జనవరి 15, 1959

హైదరాబాద్

ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం (గ్రామఫోన్ రికార్డు) 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని 7-00 తెలుగున వార్తలు 7-15 కోరుమిల్లి రామదాసు: నాదస్వరం (విజయవాడ నుండి రిలే) 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 హిందూస్థానీ సంగీత పాఠము 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 స్త్రీ సంసార్ (ఉర్దూ) 1-00 కార్మికుల కార్యక్రమము 1-30 కవ్వాలి, నాత్ (గ్రామఫోన్ రికార్డ్) 1-50 తెలుగున వార్తలు 2-00 శాస్త్రీయ సంగీత్ (గ్రామఫోన్ రికార్డు) 2-10 ఉర్దూలో వార్తలు 2-20 హైదరాబాద్ బి వలె 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 మరాటీలో కార్యక్రమము 7-00 తెలుగున వార్తలు 7-15 మైగుడ్‌నెస్: హాస్య నాటిక (ఉర్దూ) రచన: "ఆవారా" 7-30 రసమయి (విజయవాడనుండి రిలే) 7-45 రాగం, తానం, పల్లవి, టి.ఆర్. కృష్ణ మాచారి: వీణ (తిరుచ్చినుండి రిలే) 8-30 రేడియో వార్తావాహిని 8-40 సైనికదినం: ప్రసంగం 8-55 విరామ సంగీతము (గ్రామ ఫోన్ రికార్డు) 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 గొల్లకలాపం (కూచిపూడి యక్షగానం) 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 9-45 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 వయొలిన్ త్రయము: విలయవిద్వాంసులు 1-00 హైదరాబాద్ ఎ వలె 2-10 శాస్త్రీయ సంగీత్ (గ్రామఫోన్ రికార్డు) 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాద్ ఎ వలె 8-15 లలిత సంగీతం: కె సూర్యప్రతిభ (విజయవాడ నుండి రిలే) 9-30 హైదరాబాద్ ఎ వలె 10-3 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 ప్రసార విశేషాలు 6-40 భక్తిరంజని 7-00 తెలుగున వార్తలు 7-15 కోరుమిల్లి రామదాసు: నాదస్వరం 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 వాద్య సంగీతము (గ్రామఫోన్ రికార్డ్) 1-00 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే) 1-30 మధుర మణిఅయ్యర్ (గ్రామఫోన్ రికార్డ్) 1-50 తెలుగున వార్తలు 2-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 సమయి: ఎన్. ఎస్. కృష్ణమూర్తి 7-45 రాగం, తానం, పల్లవి, టి. ఆర్ కృష్ణమాచారి: వీణ (తిరుచ్చినుండి రిలే) 8-30 రేడియో వార్తావాహిని 8-40 సైనికదినం: ప్రసంగము 8-55 విరామ సంగీతము (గ్రామఫోన్ రికార్డ్) 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 లలిత సంగీతం: కే సూర్యప్రతిభ 9-30 గొల్లకలాపం (కూచిపూడి యక్షగానం) 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

అబ్రహాం లింకన్

(2వ పేజీ తరువాయి)

అబ్రహాం తన 22 ఏట ఇల్లినాయ్ ప్రాంటియర్ స్టోరులో ఒక గుమస్తా ఉద్యోగంలో చేరారు. ఆయనలోని బుద్ధిమంతతనం, భావనాశక్తి, నమ్మకం, ఓర్పు, సున్నితహాస్యం, దయాదాక్షిణ్యగుణాలకు ముగ్ధులైన అనేక మంది ఆ స్టోరుకే వచ్చి వస్తువులు కొనుక్కుపోయా ఉండేవారు. అంతేగాక ఆయన చక్కగా కథలు చెప్పేవాడు. సహవంతో చర్చించే వాడు. శాంతంగా ప్రభుత్వ విషయాలు పరిశీలించేవాడు ఇల్లినాయ్ రాష్ట్ర శాసన సభ ఎన్నికలకు నిలబడవలసిందిగా ఆయనకు స్నేహితులు ఎంతో ప్రోత్సాహ మిచ్చారు.

రాజకీయ రంగంలో అడుగు పెట్టిన ప్పుడు ఆయన వయస్సు 25 సంవత్సరాలు. ఆయన పొడుగ్గా మొరటుగా ఉండేవారు. పళ్ళెంలాంటి హ్యాటు. ఇంట్లో నేసిన ముతక చొక్కా, క్లాహామర్ కోటు, చాలీ చాలని ట్రౌజర్లూ ఈ దుస్తులన్నీ ధరించిన అబ్రహాంను చూచి అతనొక హాస్యగాడని అందరూ అపహాస్యం చేయసాగారు. కాని ఆయన నోరు విప్పితేచాలు ముత్యాల తొలకరిలాగ ఉండేది. ఆయన రూపు రేఖలు చూచి వెక్కిరించిన వాళ్ళందరూ చెవులు నిక్కపొడుచుకొని ఆయన ప్రసంగం కడు శ్రద్ధతో వినేవాళ్ళు. 1834 లో ఆయన ఇల్లినాయ్ శాసన సభకు ఎన్నికైనారు.

అబ్రహాం లింకన్ శాసన సభ్యుడుగా పనిచేస్తూ, ప్రజాసేవ కార్యక్రమంలో తీరిక దొరికినప్పుడల్లా న్యాయశాస్త్రం పఠించారు. రాష్ట్ర శాసన సభకు ఆయన మూడు పర్యాయాలు ఎన్నికైనారు. 1836 లో లింకన్ లాయర్‌గా నమోదైనారు. తనక్లయింట్లు డబ్బు ఇచ్చుకోలేని పరిస్థితులలో వారు ఇచ్చిన ధాన్యాదులతోనే తృప్తిపడేవారు.

యానీరట్లెడ్జ్ అనే వనితను ఆయన ప్రేమించారు. కాని వారి వివాహం జరుగకముందే ఆమె మరణించింది. ఆయన భగ్న మనోరథుడైనారు. ఆ విషాద సంఘటనను మరచి పోవాలనే ఉద్దేశ్యంతో తన దైనందిన కార్యకలాపాలలోను, ప్రజాసేవలోనూ మరింత మునిగి పోయారు. కొన్నేళ్ళయిన తర్వాత, ఆయన ఇంకా లాయరుగా ప్రాక్టీసు చేస్తున్నప్పుడే మేరీ టాడ్‌తో పరిచయమయింది. 1843లో వారిద్దరూ వివాహం చేసుకొన్నారు. అమెరికా కాంగ్రెసు సన్నికలలో అభ్యర్థిగా పోటీ చెయ్యవలందని ఆయన్ను స్నేహితులు ప్రోత్సహించారు.

లింకన్ తన 37వ ఏట జాతీయ రాజకీయ రంగంలో ప్రవేశించారు. కాంగ్రెసు (దిగువ సభ)కు ఎన్నికైనారు. కానీనత్వం పూర్తిగా నశించాలనీ, అదిక్రొత్త రాష్ట్రాలకూ, ప్రదేశాలకూ మహామారిలాగ విస్తరించ కూడదనీ పట్టుదలతో పోరాడారు.

కాలనీల స్థాపనకాలం నుంచీ అమెరికాకు తీసుకురాబడిన నీగ్రోలచే కానీనత్వం అన్ని పనులు చేయించేగారు. ఈ సమస్యపై దేశమందంతటా వ్యతిరేక భావాలు త్వరగా పొడసూపనవి. స్వేచ్ఛా రాజ్యంలో ఒక వ్యక్తి మరో వ్యక్తిని బానిసగా చూచి తనచేత ఉచితగం చేయించుకొనడం అని లింకన్ ఘంటాపథంగా వాదించారు. "మానవునికి స్వేచ్ఛగా జీవించటం అనేది జన్మ హక్కు" అన్న సిద్ధాంతాలపై తనకు గల విశ్వాసాన్ని సందర్భాలలో అబ్రహాం బోధించసాగారు.

1858లో, అమెరికా అంతటా బానిసత్వం పెనుభూతంలాగా పాకి పోయే పరిస్థితులలో లింకన్ తన న్యాయవాద వృత్తికి స్వస్తి చెప్పి, అమెరికా కాంగ్రెస్‌లో సెనేటర్ పదవికి పోటీచేశారు. ఆయన తన ఎన్నికల ప్రచారంలో ప్రత్యర్థి స్టీఫెన్ ఏ. డగ్లస్‌తో ఎన్నో వాదోపవాదాలు చేయవలసి వచ్చింది. డగ్లస్ గెలుపొందాడు. అయినప్పటికీ అమెరికా నలుమూలలకూ లింకన్ పేరు ప్రతిష్ఠలు పాకిపోయినవి. ప్రజలందరూ ఆయనను శ్లాఘింప సాగారు.

సాహసోపేతుడైన లింకన్ బానిసత్వ కర్మూలనకు దీటా కంకణం కట్టి, తీవ్ర కృషి సాగించారు. 1860 లో అనేక వ్యతిరేక శక్తుల మధ్య ఆయన అమెరికా ప్రెసిడెంటుగా ఎన్నికయారు. దేశమంతా అల్లకల్లోలంగా ఉన్నది ఆయన ప్రెసిడెంటుగా ఎన్నికకాగానే, అప్పటినుంచో ఎదురుచూస్తున్న దుస్సంఘటన ప్రాప్తించింది. బానిసల సమస్య ఒకరూపం దాల్చి దేశాన్ని రెండు ఖండాలుగా విచ్ఛిన్నం చేసింది. దక్షిణాదిన ఉన్న 11 రాష్ట్రాలు వేరేగా, కాన్ ఫెడరేట్ స్టేట్స్ ఆఫ్ అమెరికా అని పేరు పెట్టుకొని మరో కూటంగా ఏర్పడినవి.

అమెరికాలో రెండు వర్గాల మధ్య వైరుధ్యాలు అంతర్యుద్ధానికి దారి తీసినవి. శాంతి, ఐక్యమత్యాల కోసం లింకన్ ఎంత ప్రయత్నించినా నిష్ఫల మయిపోయింది. కాన్ ఫెడరేట్లు ఒక యూనియన్ కోటపై దండయాత్ర సాగించారు. 1861 మొదలుకొని 65 వరకూ జరిగిన సివిల్ వార్‌కు అట్లా అంకురార్పణ జరిగింది. దేశంలో ఎక్కడ చూచినా రక్త ప్రవాహమే మానవత్వం పట్ల కడు మక్కువ గల లింకన్ విచారనాగరంలో మునిగిపోయాడు. కాను కేవలంగా చూచే ఆ బానిసత్వం నిర్మూలనం కావాలనీ, అమెరికన్లు వారంలో వారు యుద్ధం చేసుకొని నిహతులవటం, అపచయం భరించరాని దయింది. దానిలో యూనియన్ సైన్యాలకు గట్టిదెబ్బ తగలింది.

లింకన్ తన జీవితంలో సాధించవలసిన కార్యాలు తొండు మాత్రమే: విచ్ఛిన్నమైన దేశాన్ని తిరిగి ఏకం చెయ్యటం, బానిసలకు విముక్తి కల్గించటం. కారుణ్య మూర్తిగానూ, యూని

(మిగతా 6వ పేజీలో)

సంక్రాంతి సందర్భంగా అందరకు మా శుభాకాంక్షలు

హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలలో నవరుచులను కలిగిన దక్షిణాది శాకాహార భోజనానికి, ధారాళంగా గాలివచ్చే విశాలమైన గదులకు—గుర్తుంచుకోండి!

నేషనల్ హోటల్

(వెజిటేరియన్ బోర్డింగ్ అండ్ లాడ్జింగ్)

జగదీష్ నివాస్, అఫ్‌జల్‌గంజ్, హైదరాబాద్. ఫోన్: 5909

విద్యార్థులకు, సెలవారీ పద్ధతిపై ఉండే వారికి ప్రత్యేక కన్సెషన్

సంక్రాంతి సందర్భంగా మా అభినందనలు-ఎల్లప్పుడు ధరించండి

N. G. DRESSES

SECUNDERABAD

ఎక్జిబిషన్‌లో స్టాల్సులో నూతన డిజైన్‌ను తీసుకుని లాభంపొందండి



ఆరోగ్యమునందు ప్రీతిగలవారు, ఎల్లప్పుడూ

లైఫ్‌బాయ్‌తో స్నానముచేయుదురు

మనము ఆటయందైనా, పనిలోనైనా మురికి కాకుండా ఏ మాత్రమూ తప్పించుకోలేము. మురికిలో వ్యాధినిగలిగించే క్రిములున్నవి. అవి మీ ఆరోగ్యమునకు ఎడతెగని ప్రమాదం. లైఫ్‌బాయ్ సబ్బు ఈ క్రిములను తడిగిచేసి మీ ఆరోగ్యమును కాపాడును.

ప్రతిరోజూ లైఫ్‌బాయ్ సబ్బుతో స్నానము చేసి మీ ఆరోగ్యమును కాపాడుకోండి.... అది ఎంతో హాయిని గలిగించునట్టిది.....

హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ వారి ఉత్పత్తి.

బుధవారం 21-1-1959 న ప్రారంభం

పురజనుల కోరికపై మరొకసారి ప్రదర్శింపబడుతున్న పౌరాణిక చిత్రం...

ఎన్నిసార్లు చూచినా తనివి తీరదు...

విజయవారి

మాయాబజార్

(పూర్తిగా పంచరంగుల చిత్రం)

సావిత్రి, నాగేశ్వరరావు, ఎన్.టి. రామారావు, ఎస్.వి. రంగారావు, గుమ్మడి, రమణారెడ్డి ఇత్యాదులు...

ప్యారడైజ్

సికింద్రాబాద్

(Trupix) -విజయరిలీజ్-

సంక్రాంతి శుభ సమయంలో ఆంధ్ర ప్రజానీకానికరతకీ శుభాకాంక్షలు అందజేస్తున్నాము

విజయవంతంగా 10 వ సంయుక్త వారం నడుస్తోంది!

జయంతి వారి

పెళ్లినాటి ప్రమాణాలు

నటీనటులు: నాగేశ్వరరావు, జమున, రాజసులోచన, ఎస్.వి. రంగారావు, ఆర్. నాగేశ్వరరావు, రమణారెడ్డి.

దీపక్ మహల్-హైదరాబాద్ ప్యారడైజ్-సికింద్రాబాద్ రాజరాజేశ్వరి-వరంగల్

(Cima) ఆటల సమయాలు: 6-00, 9-30 -సప్తయుగ రిలీజ్-

అబ్రహాం లింకన్

(1వ పేజీ తరువాయి)

యన్ సర్వ సాధికారితానూ ఆయన చేస్తున్న ప్రయత్నాలను కొందరు పూటుగా విమర్శించి మరింత క్లిష్ట పరిస్థితులు తెచ్చిపెట్టారు. లింకన్ శాంతి కోసం వీరంగా ప్రయత్నించాడు; తన లక్ష్యసిద్ధికోసం స్థిరచిత్తంతో కృషి చేశాడు. యుద్ధంలో యూనియనిస్టులకు విజయం చేకూరింది.

ఎట్టకేలకు 1863లో, యుద్ధమేఘాలు అవరించి ఉన్న ఆ సమయంలో అమెరికా చరిత్రలో మహత్తర పత్రం విడుదలయింది. బానిసలకు స్వేచ్ఛను ప్రసాదిస్తూ లింకన్ పంపించిన (ఇమాన్సిపేషన్ ప్రొక్లమేషన్) విముక్తి ప్రకటన సుక్షేత్రమైన పంటభూములన్నీ యుద్ధ భూములుగా మారి తోటి సోదరుల తలలు కుప్పతిప్పలుగా రాలడం చూచి ఆయన సహించలేకపోయారు. శాంతిని నెలకొల్పి, యూనియన్‌ను ఏక ఖండంగా విలసిల్లి చేయాలని అహోరాత్రాలు అవిరళ కృషి సాగించారు.

1863 చివరి రోజుల్లో అమెరికా చరిత్రలో అత్యంత ప్రాముఖ్యం వహించిన ప్రసంగం ఆయన చేశాడు. గెట్టిస్‌బర్గులో ఒక యుద్ధరంగం స్మారకచిహ్నాన్ని అంకితంచేస్తూ ప్రజాస్వామ్య సిద్ధాంతాన్ని విపులంగా తెలియపరిచే అమర వాక్కులు ఆయన వినిపించాడు. "... ప్రజలకోసం ప్రజలచే స్థాపింపబడిన ప్రజా ప్రభుత్వానికి ఈ ప్రపంచంలో వినాశమంటూ లేదు ... అది అమర ప్రభుత్వం" అని వక్కాణించాడు.

లింకన్ ప్రెసిడెంటు అయిన తొలి సారి మొదటి రోజులలో చాలమంది ఆయనను రూపించినా, 1864 లో ఆయనను తిరిగి ప్రెసిడెంటుగా ఎన్నుకొన్నారు. రాష్ట్రాలమధ్య విభేదాలు కలిగినందుకు, యుద్ధకాండ తొలి అధ్యాయాలతో కలిగిన అపజయాలకు ఆయనను ఘాటుగా విమర్శించారు. కాని బానిసత్వ విముక్తి ప్రకటన చేసినందుకూ, యూనియన్ సేనలుకొత్తగా సాధించిన విజయాలకు, ఉత్తరాది రాష్ట్రాలలో ఆయన పలుసుబడి ప్రబలమయింది.

1865లో యుద్ధం ముగిసింది. యూనియన్ సేనలు విజయం సాధించినవి. కుటుంబాలమధ్య పోరాటాలు, విభేదాలు సమసిపోయినవి. ఈర్ష్యలు, కక్షలు నశించినవి. నాలుగు సంవత్సరాల విషాదగాథ సమాప్తమయింది. స్వేచ్ఛ, శాంతి పరిఢవిల్లసాగినవి. మారణహోమజ్వాలలనుంచి యూనియన్ రక్షింపబడింది. ఆనంద వారిధి చెలియలి కట్టతెంచుకొని అమెరికా నలుమూలలా పొర్లింది. క్రైస్తవ దేవాలయాలన్నిటిలోనూ శాంతిని ప్రసాదించిన దయామయునికి ప్రార్థనలు జరిపారు. తమ కృతజ్ఞతాభినందలు అర్పించారు.

శాంతి కాలంలో చేయవలసిన కార్యకలాపాలు రూపొందించటంలో శాంతికాముకుడు లింకన్ ప్రజ్ఞా విశేషాలు, కరుణా కటాక్షాలు బాగా విశదమయినవి. యుద్ధం ప్రారంభించినదక్షిణాది రాష్ట్రాలతిరుగుబాటు దాన్ని శిక్షించటానికి ఆయన సమ్మతించలేదు. అప్పుడు ఆయన ప్రవచించిన వాక్కులివి: "ఎవ్వరినీ ద్వేషించక...అందరినీ అరుకంపతో చూచి...జాతికి కల్గిన గాయాలను పూర్తిగా మాన్పివేద్దాం."

శాంతి ఏకీకరణలకై తానురూపొందించిన పథకాల సత్ఫలితాలు లింకన్ చూడనోచుకోలేదు. ఆయన అస్త్రసన్యాసం చేసి అయిదు రోజులన్నా అవకపూర్వమే, వాషింగ్‌టన్‌లోని, ఒక థియేటర్‌లో పదర్శనం తిలకిస్తున్నప్పుడు దక్షిణాది మూఢుడొకడు ఆయనను తన తుపాకికి బలి కావించాడు. అతడే యాక్టర్ జాన్ విల్కిన్ బూర్, కొన్ని గంటలైన తర్వాత లింకన్ తన భౌతిక దేహాన్ని చాలించారు. ఆయన అశయం మాత్రం సిద్ధించింది.

మానవత్వం, ప్రజాస్వామ్యాల అనురాగ చిహ్నంగా అబ్రహాంలింకన్‌ను అమెరికన్లూ, అనేక దేశాల వారూ ఆరాధిస్తారు. ప్రజలు, స్వాతంత్ర్యం, మానవులలోని దయార్ద్ర హృదయాల పట్ల ఆయనకు గల అరుంకిత విశ్వాసం అమెరికన్ జాతిలో అడుగడుక్కి ద్యోతక మౌతూ ఉంటుంది. లింకన్ జీవిత గాథ పఠించడం అంటే మనం ఆ జాతి అంతరాత్మను హత్తుకొన్నట్లే భావించవచ్చు.

ఆదివాసుల సముద్ధరణ

రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ ఉద్బోధ

బోర్డి, జనవరి 2

దుర్గమ ప్రాంతాలకు సైతం వెళ్లి సాహస ఉత్సాహాలతో ఆదివాసుల సముద్ధరణకు కృషి చేయటానికి గాను స్వార్థరహిత సంఘ సేవకులు అవసరమని రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ నేడు ఇక్కడ ఐదవ గిరిజన సంక్షేమ సమావేశానికి ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో ఉద్ఘాటించారు.

రాష్ట్రపతి వర్ణనాతీత దుర్గమారణ్యాటం అవసరమనీ, వారి జీవనప్రమాణాలు పెంచటం అవసరమనీ ఇక్కడకు వచ్చారు. వివిధ ప్రాంతాల ఆయన అన్నారు.

నుంచి సుమారు మూడు వందల మంది గిరిజన జీవితాన్ని ప్రతిఫలింపజేసే ఇరిగేట్లు సమావేశానికి హాజరైనారు. చిత్రాలు, చేతిపనుల ప్రదర్శనకు గవర్నరీలో మధ్యప్రదేశ్ గిరిజన సంక్షేమ మంత్రి శ్రీ శ్రీప్రకాశ్ ప్రారంభోత్సవం చేశారు.

స్థాన్ సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ప్రారంభోత్సవానంతరం సూరత్ జిల్లా వెళ్లారు. ఫికుబాయ్ ఫీల్, అస్సాంగిరిజన సంక్షేమ మంత్రి శ్రీ విలియమ్సన్ సాంగ్మా, జనవరి 14వ తేదీనాటికి యుగోస్లావియా అధ్యక్షునికి స్వాగతమివ్వటానికి పోహార్ సాంఘిక సంక్షేమ ఉపమంత్రిణి శ్రీమతి రామజ్యోతిర్మయి దేవి కూడా గాను ఆయన ఢిల్లీ చేరుకుంటారు. ఉన్నారు. దక్షిణ రాష్ట్రాల నుంచి కూడా పెక్కుమంది డెలిగేట్లు వచ్చారు.

సమావేశ స్థలికి రెండుమైళ్ళ దూరంలోగల ఘోల్వాడ్ రైల్వేస్టేషన్‌లో రాష్ట్రపతికి ఘనస్వాగత ఇవ్వబడినది. ఆదివాసి బాలబాలికలు రంగురంగుల సాంప్రదాయక దుస్తులు ధరించి రాష్ట్రపతికి స్వాగతమిచ్చారు. సమావేశంవద్ద మరొక జట్టు ఆదివాస బాలికలు సాంప్రదాయ నృత్య, వాద్య, గీతాలతో రాష్ట్రపతిని ఆహ్వానించారు.

హోంమంత్రి శ్రీ గోవిందవల్లభ పంత్ రాష్ట్ర గవర్నర్ శ్రీ శ్రీప్రకాశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఢేబర్, కుమారి మీరాబెన్ ప్రభృతులు రాష్ట్రపతి వెంట సమావేశానికి హాజరైనారు.

ఆదివాసులసంక్షేమం కేవలం ఒక రాష్ట్రసమస్యకాదని రాష్ట్రపతి తన పార్శ్వంభోపన్యాసంలో అన్నారు. దేశమంతటిలోనూ రెండుకోట్లమంది ఆదివాసులు కలరన్నవిషయం గ్రహిస్తే సమస్యస్వభావం అవగతం కాగలదు. గ్రామసీమలలో ఎదురయ్యే అనేక కష్టాలను ఎదుర్కొంటూ ధక్కుర్ బాబా వంటి మార్గదర్శకులు ఆదిమజాతి సంక్షేమానికి చేతనైన సేవచేశారు. ఆతర్వాత పెక్కుమంది సంఘసేవకులు గిరిజన సంక్షేమానికి తమ సర్వశక్తులూ ధారపోశారు. స్వాతంత్ర్యసిద్ధి అనంతరం కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు సమస్యకు ప్రాధాన్యమిచ్చి ధనసహాయంచేయటం ప్రారంభించాయి. దేశజనాభాలో రెండుకోట్లమంది ప్రజలు వెనుకబడి ఉన్నంతకాలంపురోగతిసాధించినట్టుపరిగణించలేము ఆదిమ జాతి ప్రజల సముద్ధరణకు, వారి సుక్షేమానికి అత్యవసరమైన కొన్ని కార్యక్రమాలు జరగటం అవసరం. లాభదాయకం కానట్టి ప్రాచీన వ్యవసాయ పద్ధతులను ఆదివాసులు వర్జించేటట్టు చేసి తక్కువ భూమిలో ఎక్కువ పంటలు పండించేటట్టు నవీన వ్యవసాయ మార్గం బోధించాలని రాష్ట్రపతి అన్నారు. అటవీ కార్మికులు సహకార ఉద్యమాలకి పూనుకొనటం పట్ల ఆయన హర్షం ప్రకటించారు. ప్రభుత్వానికి నష్టంలేని విధంగా ఆదిమ జాతి ప్రజలకు లాభకరంగా ఉండేటట్టు సహకార ఉద్యమ విస్తరణ జరగాలనీ, ఇందుకుగాను ఆదివాసుల నివాస ప్రాంతాలకు వెళ్ళి సేవ చేయగల సంఘ సేవకులు అవసరమనీ రాష్ట్రపతి అన్నారు.

శ్రీ పంత్ ఉద్బోధ

దేశ జనాభాలో 20 మిలియన్ల ఆదివాసులు ఆర్థికలిమితో అలమటిస్తున్నంత కాలం సోషలిస్టు వ్యవస్థను స్థాపించలేమని పంత్ అన్నారు. మనం వారికి మరింతగా విద్యావసతులు కలుగజేయగలుగుతామని ఆయన అన్నారు.

యూనివర్శిటీ కోర్సు ప్రవేశ పెట్టటంలో కష్టాలు

అనుబంధ కళాశాలల విజ్ఞప్తి

విజయవాడ, జనవరి 11

ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాలకు అనుబంధంగా ఉన్న ప్రయివేటు కళాశాలల ప్రతినిధులు నేడు ఇక్కడ సమావేశమై యూనివర్శిటీ, మూడేళ్ళ డిగ్రీకోర్సును ప్రవేశపెట్టడంవల్ల కలుగుతున్న ఇబ్బందులను గూర్చి అనేక తీర్మానాలు చేశారు. ముఖ్యంగా ఇందుకు కావలసిన అదనపు ఖర్చును భరించడంలో ప్రయివేటు కళాశాలలకు కలుగుతున్న యిబ్బందులను ఈ తీర్మానాలు స్పష్టం చేశాయి.

కళాశాలలను సమర్థంగా నడపడానికి సభవారుసూచనలుచేశారు ప్రవేశపెట్టబడిన సంస్కరణలను జయప్రదంగా కొనసాగించడానికి సహాయం చేయాలని కేంద్రప్రభుత్వాన్ని, రాష్ట్రప్రభుత్వాన్ని కోరారు.

పరిపాలనా సంబంధమైన కొన్ని విషయాలను ప్రభుత్వ దృష్టికి, విశ్వవిద్యాలయాల దృష్టికితీసుకొనిరావడానికిన్ని, ఈ లోపాలను వెంటనే తొలగించాలని కోరడానికిన్ని సభవారు ఒక సంఘంగా యేర్పడ్డారు.

ఆంధ్ర ప్రాంతంలోని 24 కళాశాలలో 22 కళాశాలల ప్రతినిధులు ఈ సభలో పాల్గొన్నారు. శ్రీ బి. రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. విజయవాడ లయోలా కాలేజి ప్రిన్సిపాల్ సభను ప్రారంభించారు.

భారత ప్రభుత్వ విద్యాశాఖమంత్రి, భారత ప్రభుత్వ కార్యదర్శిని, విశ్వవిద్యాలయ గ్రాంట్ల కమిషన్ను, ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖమంత్రిని సందర్శించి ఈవిషయమై ఒక విజ్ఞాపనపత్రాన్ని సమర్పించడానికి సభవారు నిశ్చయించారు.

భర్తను హత్యచేసినదని ఆరోపణ

సూర్యాపేటలో స్త్రీ అరెస్టు

నల్లగొండ, జనవరి 13

సూర్యాపేట తాలూకాకు చెందిన నర్సమ (27) అనే స్త్రీని, ఆమె రంకు మగడు వెంకటులను పోలీసులు అరెస్టు చేశారు. రంకుమగనితో కుట్రపన్ని తన భర్త రామయ్యను హత్యచేసినట్టు నర్సమ్మపై పోలీసులు ఆరోపణచేశారు

నర్సమ్మ, వెంకటులు తమమధ్య రామయ్య పానకంలో పుడకలాగా పరిణమించాడని, ఆయనను ఎలాగైనా హతమార్చాలని నిర్ణయించుకొన్నారని, జనవరి 2 వ తేదీన వెంకమ్మ భర్తకు విషంకలిపిన అన్నంపెట్టినదని చెప్పబడుతున్నది. ఆ అన్నం తిని రామయ్య మరణించాడు. ఈలోగా వెంకటులు పారిపోయాడు.

ఈసంఘటనపై దర్యాప్తులు జరిపిన సూర్యాపేట పోలీసుఅసిస్టెంట్ సూపరింటెండెంటు నర్సమ్మను, ఆమె రంకు మగడిని అరెస్టుచేశారు. ఇంకా దర్యాప్తులు సాగుతున్నాయి.

తెలంగాణా సహకార సంఘాలపట్ల ఆడిట్ అధికారుల వైఖరి

(1వ పేజీ తరువాయి)

మిక సహకార సంఘాల నుంచి గాని తీసుకోబడుతున్నారు ప్రభుత్వోద్యోగులను నియమించే పై ఆచారం ఆంధ్ర ప్రాంతంలో అమలులోలేదు.

సంఘాలను ఆడిట్ చేయటం విషయంలో ఆలస్యం కావటం వల్ల రిజర్వు బ్యాంకు నుంచి వచ్చే రుణ విషయమైన అవకాశాలు కోల్పోవటం జరుగుతున్నదని కూడా వారు అంటున్నారు

హాకాను వెంటనే పునర్వ్యవస్థీకరించాలని కూడా సహకార మహాసభ కోరింది.

పాల్ రాబ్సన్ భారత పర్యటన వాయిదా

న్యూఢిల్లీ, జనవరి 13

మాస్కో నుంచి ఈరోజు మధ్యాహ్నం ఇక్కడికి రావలసిన ప్రఖ్యాత నీగ్రో గాయకుడు పాల్ రాబ్సన్ అనారోగ్యం కారణంగా తమ పర్యటనను వాయిదా వేసుకొన్నారని రాబ్సన్ ఆహ్వాన సంఘం వారు తెలిపారు. రాబ్సన్ ఎప్పుడు వస్తారో కచ్చితంగా తెలియకపోయినా ఆయన త్వరలోనే రావచ్చునని వారు ఆశిస్తున్నారు.

Printed and Published by Srimati Sita Yudhvir at 'Vir Milap Press' Mukarramjah Road, Hyderabad, Editor: K. S. Subrahmanyam

శ్రీ అన్వారీ నిరాహారదీక్షా ప్రయత్నం వాయిదా

సహకారమంత్రి హామీ ఫలితం

హైదరాబాద్, జనవరి 13

హైదరాబాద్ కేంద్ర సహకార సంఘం అధ్యక్షుడు శ్రీ మాధవరావు అన్వారీ తన నిరాహారదీక్షా ప్రయత్నాన్ని వాయిదా వేసుకొన్నారు.

సహకార రంగంలోని అనధికారుల న్యాయ సమ్మతమైన కోర్కెలను పరిష్కరించగలరనీ, కష్టనిష్టురాలను తొలగించటానికి ప్రయత్నించగలననీ రాష్ట్ర సహకార మంత్రి ఇచ్చినహామీని పురస్కరించుకొని శ్రీ అన్వారీ రేపు సాయంత్రం ప్రారంభం కావలసివున్న నిరాహారదీక్షను వాయిదా వేసుకొన్నారు.

తెలంగాణా ప్రాంతీయ సంఘాధ్యక్షుడు శ్రీ కె. అచ్యుతరెడ్డి, శ్రీ అన్వారీ గార్లు ప్రసంగించిన విలేఖరుల గోష్ఠిలో ఈ విషయం ప్రకటించబడినది.

సహకార రంగంలో అధికార, అనధికారులకు మధ్య అంతరాలు సృష్టించబడుతున్నవని ఇటీవల నిరాహారదీక్ష చేయనున్నట్లు ప్రకటించిన సందర్భంలో శ్రీ అన్వారీ విమర్శించారు. సహకార మంత్రి, తన మిత్రులు కూడా నిరాహారదీక్షా ప్రయత్నం విరమించ వలసిందిగా ఒత్తిడి చేయటం వల్ల తాను ఈ నిర్ణయాన్ని గైకొన్నట్టు శ్రీ అన్వారీ వివరించారు. సహకార రంగంలో అధికారులు, అనధికారులు సోదరభావంతో కలిసి మెలిసి వ్యవహరించేటట్టు అనుకూల వాతావరణాన్ని సృష్టించటానికి ప్రయత్నించగలనని సహకార మంత్రి హామీ ఇచ్చారని శ్రీ అన్వారీ వెల్లడించారు. "ఇటువంటి పరిస్థితులలో నిరవధికంగా నిరాహార దీక్షను ప్రారంభించటానికి పట్టుబట్టడం సబబు కాదని తోచి, ప్రయత్నాన్ని వాయిదా వేసుకొన్నాను" అని ఆయన ప్రకటించారు.

సహకార మంత్రి నిన్న శ్రీఅన్వారీ ఇంటికి వచ్చి హామీ ఇచ్చారని సహకార శాఖ తరగతులను తిరిగి ప్రారంభించటానికి అనుమతించగలనని సహకార మంత్రి వాగ్దానం చేశారనీ శ్రీ అచ్యుతరెడ్డి వెల్లడించారు. కేంద్ర సహకార సంఘం కార్యదర్శిగా తిరిగి ప్రభుత్వ అధికారిని నియమించగలమని మంత్రి అన్నారని అయితే అందుకు సంఘం వ్యతిరేకించగలదని శ్రీ అచ్యుతరెడ్డి అన్నారు.

గ్రామాలు స్వయంసమృద్ధం కావాలి

(1వ పేజీ తరువాయి)

కాలతో పోల్చి చూస్తే గ్రామాల విషయంలో చేస్తున్న కృషి అత్యల్పంగా తోచక మానదు. కాని, యదార్థం అది కాదు."

ఆహార సమస్యను గురించి ప్రస్తావిస్తూ రాష్ట్రపతి ఇలా అన్నారు:

"ఆహార సమస్యను పరిష్కరించవలసి గ్రామాలే అన్న యదార్థాన్ని ప్రజలు ఇప్పుడిప్పుడు గ్రహిస్తున్నారు ఈ సందర్భంలో మరం, దేశావసరాన్ని గురించి గ్రామస్థులకు నచ్చచెప్పటం జరగాలి. వారు ఉత్పత్తిని అధికతరం చేసేటట్లు చూడాలి.

"ప్రస్తుతం, అధికోత్పత్తి చేసినరైతుకు బహుమతి ఇవ్వబడుతున్నది. దీనికి బదులు అధికోత్పత్తి చేసిన గ్రామానికి ఆ బహుమతిని ఇవ్వటం జరిగితే, రైతులందరు సామూహికంగా కృషి చేయటానికి అవకాశం లభిస్తుంది.

"బయట నుంచి వచ్చే ఎరువులపైన ఆధార పడటం కంటే గ్రామాలలో పారేసేత్తనువినియోగించటం చాలా మంచిది అది అధికాహారోత్పత్తికి ఎంతగానైనా తోడ్పడుతుంది."

అనంతరం రాష్ట్రపతి భారీ పరిశ్రమలతో ఉన్న అనర్థాలను గురించిప్రసంగించారు. ఏదైన పట్టలమిల్లయినా మూసివేయటం జరిగితే కార్మికులెందరోనిరుద్యోగులు కావటం, దేశానికి అవసరమైన పట్టఅందకపోవటం సంభవిస్తుందని, అటువంటిది గ్రామ పరిశ్రమలలో కలుగదని రాష్ట్రపతి అన్నారు.

సెలవు

సంక్రాంతి పండుగ సందర్భంగా నేడు మా కార్యాలయానికి సెలవు గనుక రేపటి "ఆంధ్ర జనత" వెలువడదు.

సంపాదకుడు
'ఆంధ్ర జనత'

ఇందిరాగాంధీ అభ్యర్థిత్వం

(1 పేజీ తరువాయి)

రోజుల్లో పది మంది నాయకులు పార్టీ సెక్రటేరియట్‌కు నామినేషన్ పంపుతున్నారని శ్రీ రాజగారు అన్నారు.

ఇందిరాగాంధీ అభ్యర్థిత్వాన్ని బలపర్చటానికి అధిష్ఠాన వర్గం ఎందుకు నిర్ణయించుకొన్నదో శ్రీ రాజగారు రెండు కారణాలు వివరించారు: (1) అగ్ర నాయకత్వంలో యువ తరానికి అవకాశం ఇవ్వాలనుకోవటం. (2) మితవాదం వైపు మొగ్గుతున్న ఒక ధోరణిని అదుపులో పెట్టటంకోసం.

ఇందిరా గాంధీ ఎన్నిక కావటానికి సంబంధించి వివిధ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలకు చెందిన నాయకులను ప్రశ్నించగా ఎవరి నుంచిగాని ఎటువంటి అభ్యంతరం రాలేదని కూడా శ్రీ అల్లూరి అన్నారు.

బొంబాయి, మధ్యప్రదేశ్ కాంగ్రెస్ నాయకుల ప్రతిపాదన

నాగపూర్, జనవరి 13

బొంబాయి, మధ్యప్రదేశ్ కాంగ్రెస్ సంఘాల డెలిగేట్లు కాంగ్రెస్ అధ్యక్షపదవికి శ్రీమతి ఇందిరాగాంధీ పేరును ఈ రోజున ప్రతిపాదించారు.

ఎ.ఐ.సి.సి. కార్యదర్శికి బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ పంపిన ప్రతిపాదనపై ముఖ్య మంత్రి శ్రీ వై.బి. ఛవాన్, 64 వ కాంగ్రెస్ మహాసభల ఆహ్వాన సంఘాధ్యక్షురాలు శ్రీమతి కన్నమ్మార్, ఆరోగ్య మంత్రి శ్రీ కన్నమ్మార్, శ్రీ కె.కె. షా, మరి 13మంది సంతకాలు చేశారు.

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ ప్రతిపాదనపై ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మహంత లక్ష్మీనారాయణ్ దాస్, మరి పెక్కుమంది ప్రముఖులు సంతకాలు చేశారు.

శ్రీమతి ఇందిరాగాంధీ ఏకగ్రీవంగా కాంగ్రెస్ అధ్యక్షపదవికి ఎన్నిక కావలదని తాను విశ్వసిస్తున్నట్టు నాగపూర్ ప్రాంతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి జాస్ కన్నమ్మార్ నేడొక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీమతి ఇందిరా గాంధీ అభ్యర్థిత్వాన్ని బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం, రాష్ట్రంలోని అన్ని ప్రాంతీయ సంఘాలు బలపరుస్తున్నాయని ముఖ్యమంత్రి శ్రీ ఛవాన్, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. కె. షా గార్లు నేడు ప్రకటించారు.

విదేశ రేడియో ప్రసారాలను గజిబిజి చేసేపద్ధతి

ప్రచ్ఛన్నయుద్ధం ముగిసే వరకు రష్యా మానబోదట

హవానా, జనవరి 13

ప్రచ్ఛన్నయుద్ధం ముగిసేంతవరకు విదేశ రేడియో ప్రసారాలను వినిపించకుండా గజిబిజి చేయనని రష్యా మానదని సోవియట్ ఉపప్రధాని శ్రీ మికోయాన్ నిన్నరాత్రి ఇక్కడ ప్రకటించారు.

హవానాలో ఫిలం సొసైటీలు ఏర్పాటు చేసిన విందు సందర్భంలో శ్రీ మికోయాన్ అతిథులకు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటుచేశారు. అతిథులలో దిష్టాంతో జన్మించిన కవులు కిర్సనోవ్ ఆయన సతీమణి మాట్లాడారు.

సైకిల్ ట్యూబ్స్‌లో బంగారం

బొంబాయి కస్టమ్స్ అధికారుల స్వాధీనం

బొంబాయి, జనవరి 13

విదేశాల నుంచి వచ్చిన ఒక ఓడలో పత్రికలు తెలియని ఒక సైకిల్‌లో 12,500 రూపాయలు ఖరీదు చేసే బంగారాన్ని కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకొన్నారు.

సైకిల్ పైప్లకు తోపలగల రబ్బరు ట్యూబులలో బంగారంనింపబడి వున్నది.

బెల్గాం

బెల్గాం మునిసిపాలిటీలో ఆ పట్టణానికి దగ్గరలోనే ఉన్న నందగడ్, అంగోల్, మాదభావి గ్రామాలలో కర్ఫ్యూలు, కవాతులు, ఊరేగింపులు, ఆయుధాల ధారణపై విధించబడిన నిషేధం జనవరి 15 నుంచి మరో రెండు నెలలవరకు పొడిగించబడింది.

NOTIFICATION

Applications are invited from the desiring candidates with requisite qualifications for filling the following two posts in the Co-operative Central Bank Ltd. Karimnagar carrying a scale of pay of Rs. 80-3-95-5-110and dearness allowance Rs, 24 plus 2 to be subsidied by the Government .

(1) One Accountant. (Upper division grade)
(2) One Clerk. (Upper division)

The qualifications of the candidates applying to the above posts should be the following.

Secretary.

QUALIFICATIONS:

1) A pass in the H. S. L.C. or an equivalent examination eligible for College course or Government service.

2) A pass in the examinations in Book keeping, Banking and Auditing held by the Central Co-operative Institutes Madras or Tairapathi or by the Hyderabad Central Co-operative Institutes Hyderabad or by the Andhra Desha Co-operative Union, Rajah-Mundry or any other examination in the above subjects considered as equivalent by the Registrar Co-operative Societies Hyderabad.

3) Age of the candidate should not exceed 30 years on the date on which the candidate assumes charge of the.

SECURITIES:

Cash security Rs, 250/- and unencumbered immovable property security worth of Rs, 250/- or fedelity garantee policy for Rs. 250/- should be furnished before appointment.

The applications are accepted only from those who fulfil the above prescribed qualifications and conditions.

Last date for receipt of applications is 20th January 1959. All applications should be addressed to the Secretary Co-operative Central Bank, Karimnagar. Ltd,

Secretary.

నేడు మధ్యాహ్నం 3-30 గంటలకు
బ్రహ్మాండమైన విడుదల!
అన్నమాటను నిలబెట్టుకోడానికి అన్నిటినీ త్యాగంచేసిన
ఒక చక్రవర్తి గాథ...
ప్రభా పిక్చర్స్ వారి
హరిశ్చంద్ర

నటీనటులు: సావిత్రి, మోదక్, సులోచన, కృష్ణకుమారి, తబ్బూ, నిరంజన్ శర్మ, సూర్యకాంత్, ఇంద్రబన్నాట్, జానకిదాస్ తదితరులు

ప్రభాత్ ??? సికింద్రాబాద్
హైదరాబాద్ (TRUPIX) -జనరల్ ఫిలిమ్ ఎక్స్ఛేంజ్ లిమిటెడ్-

నేడు మధ్యాహ్నం 3-15 గంటలకు బ్రహ్మాండమైన విడుదల!

హాస్యంలోను... గీతంలోను... విన్యాసాలలోను ఇంతవరకు ఇటువంటి ఉత్తమ చిత్రం రాలేదు... ఇకరాదు పోదు పోదాము...
ఒక [illegible] యువతుల కథ.....

వి. ఎస్. ఫిల్మ్స్ వారి చత్రికానామ్ గాడి

నటీనటులు: [illegible]

దర్శకత్వం: నిర్మల్ ఘోష్
అశోక్ హైదరాబాద్

సంగీతం: ఎస్. డి. బర్మన్
మనోహర్ సికింద్రాబాద్

(TRUPIX) ఆటల వివరాలు: 3-15, 6-15, 9-30 — విజయ రిలీజ్ —